నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం | సెప్టెంబర్ 27, 2023 | www.navatelangana.com

జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు హాలియా విద్యార్థి



నవతెలంగాణ-హాలియా

ఈనెల 27 నుంచి అక్టోబర్ 10వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురంలో నిర్వహించనున్న జాతీయస్థాయి సబ్ జూనియర్ బాలుర ఫుట్ బాల్ పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా, తెలంగాణ గురుకుల పాఠశాల (బాలుర) చండూరు క్రీడాకారుడు చింతలచెర్వు తేజు, ఎంపికైనట్లు ఫుట్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ పాల గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. హాలియా పట్టణానికి చెందిన సి.హెచ్ తేజు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారుడును ఫుట్ బాల్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, అధ్యక్షుడు బండారు ప్రసాద్, బొమ్మ పాల గిరిబాబు, కోచ్ లింగ్యా నాయక్ అభినందించారు.

ఎస్టీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల మండల కేంద్రంలో గిరిజన బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ జవహర్‌లాల్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదా నాయక్, మండల కార్యదర్శి వీరన్నలు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన గిరిజన బాలికలు దామరచర్ల లోని పలు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ ప్రభుత్వ బాలికల గిరిజన వసతి గృహం లేకపోవడం వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మారుమూల గ్రామాల నుండి బస్సుల ద్వారా రావడం వల్ల పాఠశాల కు సరైన సమయంలో రాలేకపోతున్నట్లు చెప్పారు. కావున తక్షణమే అధికారులు స్పందించి గిరిజన బాలికల వసతి గృహం ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ , బంగారు, బాబు ,సందీప్ ,చంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు..

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ


మిర్యాలగూడ

పేదల పక్షాన చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. రాష్ట్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హనుమాన్ పేటలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, డిఎస్పి వెంకటగిరి సీఐ సత్యనారాయణ బీసీ సంఘం నాయకులు రజక సంఘం నాయకులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక క్యాంపు కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుర్ర విష్ణు, టిఆర్ఎస్ నాయకులు ఏడుకొండలు బాసాని గిరి, ఎండి సోయబ్, శ్రీనివాస్ యాదవ్, నాగభూషణం పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్: తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాటం అజరామరం, స్ఫూర్తిదాయకమని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. మంగళవారం ఐలమ్మ జయంతి సందర్భంగా స్థానిక సాగర్ రోడ్డులో గల ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కనగల్లు జడ్పిటిసి మెంబరు చిట్ల వెంకన్న, ఉపాధ్యాయ నాయకులు బిక్షం గౌడు, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, సామాజిక ప్రజాసంఘాల నాయకులు బకరం శ్రీనివాసు, మానుపాటి బిక్షమయ్య, తక్కెళ్ళపల్లి శ్యామ్, నాగేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామాజిక నాంది పలికిన ధైర్య శాలి చాకలి ఐలమ్మ అని నల్గొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ పట్టణం సాగర్ రోడ్డులో గల ఆమె విగ్రహానికి శాసన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అర్‌వి కర్ణన్, మున్సిపల్ చైర్మన్ ఎం సైది రెడ్డి, బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఐలమ్మ ఆశలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ.. ఒక మహిళగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలుగా ఆమె పోరాటం స్ఫూర్తి దాయకం అన్నారు. ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరి సత్య నారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధపోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్ యాదవ్, రిటైర్డ్ ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్,బి.సి.అభివృద్ధి అధికారి ఖాజా నజీం అలీ , చెన్నయ్య, చిక్కుళ్ళ రాములు, అంజయ్య, వెంకన్న ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కుల సంఘాల, బీసీ సంఘాల, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్‌లు ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అధ్యక్షతన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి , డిప్యూటీ సీఈవో జి. కాంతమ్మ ఈ ఈ కె.తిరుపతయ్య, యం డి. ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ ముజుబుద్దీన్, నాగయ్య, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల టౌన్: చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రజక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రుద్రారపు పెద్దులు, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రజక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, లింగస్వామి, వివిధ ప్రజా సంఘాల నాయకులు గుడిసె లక్ష్మినారాయణ, అవిశెట్టి నర్సింహ, చిర్రబోయిన గట్టయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొలుగూరి లింగయ్య, యల్లం వీరయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల కేంద్రంలో మంగళవారం వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటపేట బాలయ్య,సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, సిలివేరు వెంకటేష్,పగడాల రఘు,శీను, వెంకటపేట చంద్రయ్య,అంజయ్య,శేఖర్, పగడాల లింగయ్య, కోరే సాయిరాం, కొలుకులపల్లి యాదయ్య, పగిళ్ల గిరి, ఎలిమినేటి సత్తిరెడ్డి, జమ్మల వెంకటేష్ పాల్గొన్నారు.

చండూరు: వీరోచిత పోరాటాల విప్లవ గాధ చాకలి ఐలమ్మ అని చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ళ శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు భూతరాజు, మహనీయుల సంఘం ఏ అంజన్న, మండల కన్వీనర్, నేర్మాట శంకర్ ఎమ్మార్పీఎస్ నాయకులు టి అశోక్, మాల మహానాడు నాయకులు, ఎమ్ లక్ష్మణ్, సంగెపు మల్లేష్, మామిడి రాజు, పగిళ్ళ శ్రీను, సంగెపు శ్రీను, నలపరాజు యాదయ్య, భూతరాజు రమేష్, ఆర్ నరసింహ సిహెచ్ వెంకన్న పాల్గొన్నారు.

నకిరేకల్: చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, దళిత బంధు జిల్లా కోఆర్డినేటర్ దైద పరమేశం, టిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, ఎల్లప్ప రెడ్డి సైదిరెడ్డి, పగిళ్ల వెంకన్న, చెరుకు వీరయ్య, సైదులు, చింతల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండకలెక్టరేట్

నార్కట్ పల్లి: చాకలి ఐలమ్మ పోరాటం నేటికి స్ఫూర్తిదాయమని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి యాదగిరి గౌడ్ కార్యాలయ పర్యవేక్షకులు ప్రదీప్ కుమార్ మండల పరిషత్ పంచాయతీ అధికారి బి సత్యనారాయణ సర్పంచులు సతీష్, నర్సిరెడ్డి, ఏపీవో యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి: చాకలి ఐలమ్మ నేటి సమాజానికి ఆదర్శం అనివైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామంలో మంగళవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు కామ్రేడ్ చాకలి ఐలమ్మ జయంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న ,దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు ప్రజానాట్యమండలి నాయకులు దండు శంకరయ్య శంకర్ బోల్లెద్దు సైదులు రాజశేఖర్ రెడ్డి శంకర్ రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కేతేపల్లి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల లో మంగళవారం అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ పోరాట పటిమ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ లక్ష్మారెడ్డి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే తాండాల రోడ్లకు మహర్దశ

నవతెలంగాణ-చింతపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గిరిజన తాండాల రోడ్లకు మహర్దశ వచ్చిందని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండలం బోటిమిది తండా వద్ద రూ.1.17కోట్లతో బిటి రోడ్డు పనులకు, చౌల తండా వద్ద రూ.1.40కోట్లతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బిటి రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, దండేటికార్ ప్రసాద్,సుమన్ నాయక్,బాదేపల్లి నిరంజన్,బిచ్యానాయక్, పోలేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల రాములు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా మండల అధ్యక్షునిగా జోసెఫ్



నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యజమాన్య సంఘం (టస్మా) మండల కమిటీ సమావేశంలో మండల అధ్యక్షునిగా జోసెఫ్‌ను నియమిస్తూ మంగళవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ముక్క ముల రామ్మోహన్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోసఫ్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.. ప్రధాన కార్యదర్శిగా నాతి సైదులు , కోశాధికారిగా కొంపెల్లి చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులుగా జగన్మోహన్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి సత్తిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఏ శ్యాంసుందర్ రెడ్డి, ఎం జానారెడ్డి, చర్లపల్లి గణేష్, ప్రవీణ్ రెడ్డి ఉన్నారు.

స్టాండ్ మగ్గాల కోసం దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

జియో ట్యాగ్ కలిగిన చేనేత కార్మికులు స్టాండ్ మగ్గం కోసం దరఖాస్తు చేసుకోవాలని చిట్యాల చేనేత సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం పర్సన్ ఇంచార్జ్ పెద్ది నరేందర్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని పెన్షనర్ భవనంలో మంగళ వారం జరిగిన సంఘం మహాసభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మగ్గాల మీద ఆధారపడి జియో ట్యాగ్ గుర్తింపు పొందిన వారందరూ అర్హులే నని, ఈ నెల చివరి వరకు నల్లగొండ ఏ డీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మిర్యాల శ్రీను, గంజి తులసీదాస్, సంగిశెట్టి మనోహర్, చేపూరి శ్రీనివాస్, మేనేజర్ కందగట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-చింతపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బాజెపల్లి నిరంజన్ గౌడ్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండలంలోని గోడకొండ్ల గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభించి మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల్లో తండాలలో అభివృద్ధి చేసిన ఘనత రవీంద్ర కుమార్ కే దక్కుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

29న నియోజకవర్గంలో మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన

నవతెలంగాణ-దేవరకొండ

ఈనెల 29న నియోజకవర్గంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటనను విజయవంతం చేయాలని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టి కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్, జడ్పీటిసి కేతవత్ బాలు, జడ్పీటీసీ సలహాదారులు మారుపాకుల సురేష్ గౌడ్, పసునూరి యుగేందర్ రెడ్డి, టి వి ఎన్ రెడ్డి, రమావత్ దాస్రు నాయక్, లోకసాని తిరపతయ్య, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రాజినేని వెంకటేశ్వర్ రావు, ముత్యాల సర్వయ్యావైస్ ఎంపీపీ చింతపల్లి, ముక్కమల్ల బాలయ్య, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్ రావు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నేనావత్ శ్రీను, రమావత్ మోహన్ కృష్ణ, కేతవత్ లక్ష్మణ్ నాయక్, అరేకంటి రాములు, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

వినాయక లడ్డూ కైవసం చేసుకున్న ఎంపీపీ



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత తొమ్మిది రోజులుగా గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్నారు. కాగా మంగళవారం తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డూను వేలం పాట వేయగా ఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి దంపతులు వేలంపాటలో లడ్డూను సొంతం చేసుకున్నారు.

నేడు మిర్యాలగూడ బంద్

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేడు మిర్యాలగూడ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఆధ్వర్యంలో మంగళవారం అమరవీరుల స్తూపం నుండి బస్టాండ్, రాజీవ్ చౌక్, ఈదులగూడ, హనుమాన్ పేట, ఫ్లై ఓవర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బంద్‌కు అన్ని వర్గాల ప్రజల, వ్యాపార వేత్తలు, విద్య సంస్థలు, వాణిజ్య వర్గాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, డాక్టర్ రాజు, మాడుగుల శ్రీనివాస్ మాలోతు దశరథ నాయక్, సోయాబ్ ,శివ,దాశరాజు జయరాజు, కొత్తపల్లి సైదులు బొల్లిలగొర్ల రామ్మూర్తి యాదవ్, గొప్పుని నాగేష్ జోసెఫ్, రాళ్లపల్లి నరేష్, పెంటమల్ల రంజిత్,వడ్డే బోయిన శ్రీనివాస్, సైదులు, నాగేందర్, సత్యనారాయణ, ప్రభాకర్, వెంకన్న తదితులున్నారు.

బాలికను పెండ్లి చేసుకున్న యువకుడు అరెస్టు



నవతెలంగాణ-మిర్యాలగూడ

బాలికను తీసుకువెళ్లి పెళ్లి చేసుకున్న యువకుడితోపాటు సహకరించిన మరో ముగ్గురు యువకులపై ఫోక్సో కేసు నమోదు చేస్తూ నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు రూరల్ సిఐ సత్యనారాయణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 22న మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బాలిక పాఠశాలకు వెళ్లి కనిపించకుండా పోయిందని తండ్రి ఫిర్యాదు చేశాడు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు యాదగిరి పల్లి గ్రామానికి చెందిన శరంది అతని తమ్ముడు శరత్ మిత్రులు అంజి మహేష్ కలిసి ఆ బాలికను ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లి అడవిదేవులపల్లి మండలం సత్రశాలకు తీసుకెళ్లి పెళ్లి చేసుకున్నట్టుగా గుర్తించారు. అక్కడ ఆ మైనర్ పై లైంగిక దాడి చేసి హైదరాబాదుకు తీసుకువెళ్లారని, భయపడిన ఆ మైనర్ బాలిక మా నాన్న దగ్గరికి వెళ్తా అనగా వారు ఆ అమ్మాయిని హయత్ నగర్‌లో వదిలిపెట్టి వెళ్లిపోయారన్నారు. అప్పటికి వెతుకుతున్న తల్లిదండ్రులు, పోలీసులు మైనర్ బాలికను గుర్తించి ఇంటికి తీసుకువచ్చారని చెప్పారు. పరారీలో ఉన్న నిందితులను మంగళవారం మండలంలోని అవంతిపురం వద్ద ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు వారిని పట్టుకున్నట్లు తెలిపారు. వారిపై ఫోక్సో కేసు నమోదు చేసి న్యాయమూర్తి ముందు హాజరు పర్చి రిమాండ్కు తరలించినట్లు చెప్పారు. స్నేహం పేరుతో జీవితం పాడు చేసుకోవద్దని, మిత్రుడు ప్రేమించాడని బాలికను తీసుకెళ్లి బంగారు ను భవిష్యత్తుని యువకులు నాశనం చేసుకోవద్దు అన్నారు. బాలికను పెళ్లి చేసుకున్న వ్యక్తితో పాటు అతనికి సహకరించిన వారి పైన కూడా ఫోక్సోసక్తం వర్తిస్తుందని అది గమనించకుండా స్నేహం కోసం మిత్రుల ప్రేమ పేరుతో ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దు అన్నారు. యువత సమాజం పట్ల, చట్టాల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.

అంగన్వాడీలకు న్యాయం చేయాలి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అంగన్వాడీలకు వెంటనే న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ చేశారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం మిర్యాలగూడలో అంగన్వాడీలు బోనాలతో నిరసన తెలిపారు. స్థానిక రాజీవ్ చౌక్ వద్ద మానవహారం చేశారు. సమ్మెకు మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ సమ్మెలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ నాయకులు సయ్యద్, యాదగిరి, అంగన్వాడీలో పార్వతి, మల్లేశ్వరి, ప్రమీల, నిర్మల, స్వరాజ్యం, అరుణ, రాధాబాయి, సైదమ్మ, లక్ష్మి, వజ్రమ్మ రాణి, సైదాబీ పాల్గొన్నారు.

మర్రిగూడ: అంగన్వాడీల సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

చండూరు: అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శిబొట్టు శివకుమార్ అన్నారు. మంగళవారం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు కెవిపిఎస్ తరపున పూర్తిగా మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దోటి వెంకన్న, సిఐటియు సీనియర్ నాయకులు మొగుదాల వెంకన్న, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు కే దారి, సత్తమ్మ, నాగమణి, రమణమ్మ సునీత, జగదీశ్వరి, తారక, జ్యోతి, మంగమ్మ, శోభ, పద్మ, విజయనిర్మల, వనజాత, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, పార్వతమ్మ, అండాలు పాల్గొన్నారు.

హాలియా: సర్కార్ దిగివచ్చే వరకు ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమిస్తామని సీఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హాలియాలో మంగళవారం చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మన్నెమ్మ, సుగుణమ్మ, యాదమ్మ, శారద, వసుంధర, ఫర్విన్ శాంతమ్మ ఎల్లమ్మ, శ్రీదేవి, రజిత, నీల, సుధా ఉన్నారు.

నకిరేకల్: న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మెయిన్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వంటిపాక వెంకటేశ్వర్లు మాట్లాడారు. సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి, ప్రతినిధులు సుభాషిని, లలిత, వెంకటమ్మ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ


మిర్యాలగూడ

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె మంగళవారం రెండో రోజు చేరుకుంది. ఏరియా ఆసుపత్రిలో సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనమివ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిఐటియు జిల్లా సహా కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి రవి నాయక్ ఆశా వర్కర్లు స్వర్ణ, తాహీరా, జ్యోతి, లోకేశ్వరి, మంగతాయి, రాజేశ్వరి, రమాదేవి, జ్యోతిక పాల్గొన్నారు.


కట్టంగూర్

కట్టంగూర్: ఆశా వర్కర్స్ కు రూ.18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా వర్కర్ల సమ్మె రెండవ రోజు సందర్భంగా మండల కేంద్రంలోని యంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవదిక సమ్మెకు వీరారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. కరోనా మహమూరి కాలంలో కరోనను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారన్నారు. ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనమివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చౌగొని ధనలక్ష్మి, రేణుక ,నాయకురాలు పార్వతమ్మ ,రేణుక, శ్రీదేవి, భారతి ,సుజాత, సంధ్య, అనిత ,శోభ జీపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న అంజయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ,జంపాల వసంత, వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దామరచర్ల: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు దామరచర్ల లో చేపట్టిన సమ్మెకు మంగళవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి లింగా నాయక్ , సిఐటియు నాయకులు దయానంద్ ,సిపిఐ పార్టీ నాయకులు జమ్మల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: ఆశా వర్కర్స్ కు రూ.18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా వర్కర్ల రెండవరోజు సమ్మె సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో ఆశ వర్కర్ల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)మండల అధ్యక్షురాలు రామావత్ కవిత, ఉపాధ్యక్షురాలు ఏదుళ్ళ కవిత జిల్లా కమిటీ సభ్యులు కోరె లలిత, మమత, సునీత అండాలు, విజయలక్ష్మి యాదమ్మ ,శోభ, జ్యోతి, రజిత, అనిత, అంజమ్మ, సైదమ్మ, శంకరమ్మ, రాధిక, నాగమణి, భాగ్యమ్మ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: ఆశా వర్కర్స్‌కు రూ.18 వేలు వేతనం అమలు చేయాలని సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరకొండ ఆర్డిఓ కార్యాలయం ముందు రెండో రోజు మంగళవారం జరిగిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగటి నాగరాజు, రైతు సంఘం జిల్లా నాయకులు బిజిలి లింగయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శైలు, చిట్టి, విమల, విజయ లలిత అంజమ్మ మంజుల వెంకటమ్మ కళావతి పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలి



ఏ గ్రేడ్‌కు రూ.2203, సాధారణానికి రూ.2183

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నవ తెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వానాకాలం 2023-24 సీజన్‌కు వరి ధాన్యం కొనుగోలుకు అయా శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో వచ్చే వానాకాలం 2023-24 సీజన్ వరి ధాన్యం సేకరణ పై వివిధ శాఖల అధికారులు,రైస్ మిల్లర్ల తో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2023-24 సీజన్ లో జిల్లాలో సుమారు 6 లక్షల 75 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు.అక్టోబర్ రెండవ వారం నుండి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖలు అక్టోబర్ 1 నుండి కార్యాచరణ ప్రణాళికతో ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా లో 274 కొనుగోలు కేంద్రాలు, ఐ . కె.పి.,పి. ఏ.సి.ఎస్.ద్వారా ఏర్పాటు కు ప్రాథమికంగా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.రైతుల నుండి ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్ కు 2203 రూ.లు,సాధారణ రకం క్వింటాల్ కు 2183 రూ. లు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పౌర సరఫరాల సంస్థ గన్నీ లు సమకూర్చు కోవాలాని,అదే విధంగా రవాణా కు ఏర్పాట్లు చేయాలని పౌరసరఫరాల డి.యం.ను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు టార్పా లీన్ లు, ప్యాడి క్లీనర్ లు,తూకం యంత్రాలు మార్కెటింగ్ శాఖ సరఫరా చేస్తుందని అన్నారు.వ్యవసాయ శాఖ తేమ శాతం పరిశీలన, తూనికలు కొలతలు శాఖ తూకం యంత్రాలు పై స్టాంపింగ్ చేయాలని అన్నారు.రైస్ మిల్లర్లు సి.యం.అర్ డెలివరీ వేగవంతం చేయాలని మిల్లర్ లను ఆదేశించారు ఈ సమావేశం లో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌరసరఫరాల డి.యం.నాగేశ్వర్ రావు,వ్యవసాయ శాఖ జె.డి.శ్రావణ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిణి కాళిందిని రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ ప్రతినిధులు బాబీ, శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు వంట చేయం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన వేతనం పెండింగ్ బిల్లుల కొరకై ఈనెల 28వ తేదీ నుండి వంట బందు చేసి నిరవధిక సమ్మెలోకి వెళ న్నామని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ తెలిపారు. మంగళవారం తిరుమలగిరిసాగర్ మండల ఎంఈఓ కార్యాలయాల కంప్యూటర్ నాగయ్యకు కార్మికులతో కలిసి సమ్మె నోటీసును అందజేసి మాట్లాడారు. కార్మికులు అప్పులు తెచ్చిన దగ్గర మిత్తీలు కట్టలేక అప్పులు తేలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పానుగంటి లక్ష్మమ్మ ,జిల్లా నాయకులు అనుముల అలివేలు, వట్టి కోటి అంజమ్మ ,రాయించు సైదమ్మ ,పానుగంటి ఎల్లయ్య, బి మణి, తక్కలపల్లి శ్రీను, కే మంగమ్మా, సుజాత, ఇద్దమ్మ లలిత, భారతమ్మ, మొగిలమ్మ గీత, లలిత, వెంకటమ్మ, వజ్రమ్మ, మల్లయ్య పాల్గొన్నారు.

గేదెలకు చికిత్స చేయించుకోవాలి

నవతెలంగాణ-మునగాల

ఎదకురాని, చూడి నిలవని గేదెలకు వెంటనే చికిత్సలు చేయించుకోవాలని మునగాల పశు వైద్యాధికారి భాస్కర్ కోరారు.మంగళవారం తిమ్మారెడ్డిగూడెంలో గేదెలకు గర్భకోశ నివారణ చికిత్సలు నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 51 గేదెలకు, ఒక ఆవుకు చికిత్స చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రవి, శ్రీను,గోపాలమిత్రలు సతీష్, సైదులు, సురేష్,శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండలకేంద్రంలో ఈనెల 29న రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను మంగళవారం ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ పరిశీలించారు. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద, రామాలయ ప్రాంగణం ముందు సభా ఏర్పాట్లను, వంద పడకల ఆస్పత్రి శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటి కొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,బీఆర్ఎస్ నాయకులు, గుండగాని రాములుగౌడ్, పులుసు యాదగిరి, గోపగాని రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.





అక్టోబర్ 9న ధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎల్ఐసీ ఏజెంట్లు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 9న హైదరాబాద్ జోనల్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ మర్కాల వెంకటరెడ్డి ఏజెంట్స్ కు పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని ఎల్ఐసీ బ్రాంచి కార్యాలయంలో చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.అనంతరం మాట్లాడుతూ బీమా రంగంలోని అన్ని లావాదేవీలపై జీఎస్టీ ఎత్తివేయాలన్నారు.ఏజెంట్స్ మెడికల్ క్లయిమ్ సమస్యలను పరిష్కారం చేయాలని, ఏజెంట్లకు కేరళ తరహాలో పెన్షన్ సౌకర్యం కల్పించాలని,ఏజెంట్లకు రక్షణ కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టాలని,పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కారము చేయాలని నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు,ఏఓఐ జిల్లా నాయకులు సారెడ్డి వెంకట్‌రెడ్డి, చిల్లంచర్ల కృష్ణయ్య, బోళ్ళ వెంకట్‌రెడ్డి, చెరుకు సత్యం,స్థానిక నాయకులు చిలకల శ్రీనివాసరెడ్డి, బానోతు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

నవతెలంగాణ-చివ్వెంల

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహాదానమని డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు బూడిద లింగయ్య అన్నారు.మంగళవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కుడకుడలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈదునూరి సంతోష్-రేణుక దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు షరీఫ్,చింటూ,శ్రీకాంత్, భరత్, శివ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

నవతెలంగాణ-నేరేడుచర్ల

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలోని బీసీ గురుకుల పాఠశాలలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛత ప్లెడ్జి, క్విజ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బుడిగె వెంకటప్పయ్య, మేనేజర్ అశోక్‌రెడ్డి, పర్యావరణ ఇంజనీరు ఎం.శివకుమార్, మున్సిపాలిటీ వార్డు అధికారులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



యుగంధర్ అరెస్ట్ హేయమైన చర్య

నవతెలంగాణ-మద్దిరాల

అడ్డగూడూరు మండల కాంచనపల్లి లో బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు, అడ్వకేట్ యుగంధర్‌ను పోలీసులు నిర్బంధించి అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో కలిసి మాట్లాడారు.అధికార పార్టీ నాయకులు ఎంతనిర్బంధిస్తే కాంగ్రెస్ అంత ధైర్యంగా పోరాటం చేస్తుందన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాక అమృతమల్లు,మండల ఉపాధ్యక్షుడు పులిగిల్ల లింగయ్య,ప్రధాన కార్యదర్శి కసనబోయిన లింగయ్య, జాటోతు చెన్ను,కూజా ఏళ్లేష్,మేకల రవి,వల్లపు అనిల్,కొమ్ము లిమాస్ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్యకార్మికులకు హెల్త్‌క్యాంప్

నవతెలంగాణ-తిరుమలగిరి

స్వచ్ఛ భారత్ దివస్ స్వచ్ఛత హై సేవ 2023 ఇండియన్ స్వచ్ఛత లీగ్,సఫాయి మిత్ర సురక్ష షివిర్ సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 02 వరకు జరగనున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలనే ఉద్దేశంతో తిరుమలగిరి పట్టణంలో పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ కార్యాలయం నందు హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, డాక్టర్ మల్లెల వందన , బిచ్చునాయక్, కౌన్సిలర్స్ సరిత,ప్రియాలత, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని యల్లాపురం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీపీ భూక్యా గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి చల్లని కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని భగవంతుడిని వేడుకున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెట్టేతండా సర్పంచ్ మాలోత్ మోతీలాల్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ బైరెడ్డి జితేందర్‌రెడ్డి, నాయకులు సతీష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తీగల శేషరెడ్డి, చాంద్‌పాషా, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఐలమ్మ సాహసమే తెలంగాణ సమాజానికి స్ఫూర్తి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ సాయుధపోరాటంలో బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిలబడిన వీరనారి చాకలి ఐలమ్మ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ జగదీశ్‌రెడ్డి అన్నారు.చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.ఐలమ్మ సాహసమే తెలంగాణ సమాజానికి స్ఫూర్తి అన్నారు.సైదా పోరాటంలో ఆమె చూపించిన తెగువ ప్రపంచంలోనే తెలంగాణకు గుర్తింపు తెచ్చిందని కొనియాడారు.తమ హక్కుల కోసం కొట్లాడే వారికి ఆమె జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు.ఆ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కేసీఆర్ పాలన కొనసాగుతుందన్న మంత్రి ఆ యోధురాలి స్ఫూర్తితో సాగుతున్న కేసీఆర్ పాలన ద్వారా అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో తెలంగాణను



మునగాలలో...

నెంబర్‌వన్‌గా నిలబెట్టాయన్నారు.జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యలో ఐలమ్మ పోరాట స్ఫూర్తితో అధిగమించాలన్నారు.కేసీఆర్ హయాంలోనే తెలంగాణ



సూర్యాపేటలో...

పోరాటయోధులకు సముచిత గౌరవం లభించిందన్న మంత్రి, ఐలమ్మ ఆశయాలను నెరవేర్చడమే ఆమెకు మనమంతా ఇచ్చే అసలైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్,కలెక్టర్ వెంకట్రావ్, అడిషనల్ కలెక్టర్ ప్రియాంక,జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల న్నపూర్ణమ్మ, జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి,కార్మిక సంఘం నేత వై.వీ, బీసీ కుల సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : చాకలి ఐలమ్మ జీవితం చరిత్రలో చిరస్మరణీయమని సీపీఐ జిల్లా నాయకులు సీహెచ్.సీతారాం అన్నారు.మండల కేంద్రంలోని స్థానిక చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్ లో ఐలమ్మ 124వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గడ్డం వినోద్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సారెడ్డి రాఘవరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాసర్ల రాజేష్, డీవైఎఫ్ఐ మండల నాయకులు దేవరం శ్యామ్, తోకల బద్రి,చింతకాయల ఎల్లయ్య నెమ్మాది శ్రీకాంత్, రజక సంఘం నాయకులు తంగేళ్ల మంగయ్య, గరిపాకుల సతీష్, ప్రభాకర్, సట్టు గోపి ,వీరబాబు, తంగేళ్ల శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

28న నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 28 నుండి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మిట్టగనుపుల ముత్యాలు మధ్యాహ్న భోజన కార్మికులకు పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె నోటీసు ఎంఈఓ షేక్ సలీం షరీఫ్‌కు అందజేసి మాట్లాడారు.డిమాండ్ల పరిష్కారం కోసం సెప్టెంబర్ 28 నుండి మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాలల్లో భోజనం వండకుండా నిరవధిక సమ్మెను చేస్తున్నారని,సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు గురజాల తిరుపతమ్మ, నాగలక్ష్మి, సుజాత,కుసుమ, అనంత, సావిత్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్:మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 28 నుండి జరుగు సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ కోరారు.మంగళవారం మండలంలోని లింగాల, దుపహాడ్, ముకుందాపురం, చీదేళ్ల, మల్కాపురం, భక్తాలపురం, ధర్మాపురం గ్రామాల్లో మధ్యాహ్న భోజన కార్మికులను మంగళవారం కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటమ్మ, ధనలక్ష్మీ, రంగమ్మ సునీత, మన్నెమ్మ, పద్మ, మానస, గోవిందమ్మ పాల్గొన్నారు.

నేరేడుచర్ల :అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన



కోదాడలో...

జీతాలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకరయ్యకు మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సమ్మె నోటీస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల నాయకురాలు మొగిలిచర్ల రుద్రమ్మ,సీఐటీయూ నాయకులు కుంకు తిరుపతయ్య, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని టీటీడీ బోర్డు చైర్మెన్ సాముల రామిరెడ్డికి తెలంగాణ ఉద్యమకారులు ముత్తినేని వెంకటేశ్వరరావు పోతుగంటి రమేష్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హుజూర్‌నగర్ పట్టణంలో వెంకటే శ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు వయోవృద్ధులకు ఇబ్బందులు లేకుండా సులభంగా దర్శనం జరిగే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం సాముల రాంరెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తన పరిధిలో కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పోనుగుపాటి



వాసుదేవరావు, కందిబండగోపాల్, కామిశెట్టి శేషగిరి, నందయ్య, నాగేందర్ పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో గొర్రెల పంపిణీ నిల్

నవతెలంగాణ-నూతనకల్

పశు సమర్థక శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే యాదవులకు ప్రభుత్వం ఇస్తున్న గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వీర్యం అవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని పశు వైద్య కేంద్రం ముందు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు.గొర్రెల పంపిణీ కోసం డీడీలు చెల్లించిన వారందరికీ ఇవ్వకుండా కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు.ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి డీడీలు కట్టిన యాదవ సోదరులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పుల పాపయ్య,బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్, ఇమ్మారెడ్డి మహేష్‌రెడ్డి, సతీష్, లింగన్న, మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం మామిడాల ఆవాసం కోక్యానాయక్‌తండా (గ్రామపంచాయతీ)లో ఇస్లావత్ బీక్యానాయక్ అనారోగ్యంతో మరణించటంతో వారి కుటుంబాన్ని దూపటి రవీందర్ పరామర్శించారు.ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ బానోత్ యాకుబ్‌నాయక్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్‌నాయక్, మామిడాల సర్పంచ్ బెడద కరుణాకర్,గుగులోత్ సురేందర్,దల్స,బొడియ,సోములు,రవీందర్,చంద్రు తదితరులు ఉన్నారు.



గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నూతనకల్

అక్టోబర్ 4వ తేదీన సూర్యాపేటలో జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు ఎలికట్ట విజయ్‌కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్టు తెలిపారు. సూర్యాపేటలోని కొత్త బస్టాండ్ నుండి పబ్లిక్ క్లబ్ వరకు భారీ ర్యాలీ ఉంటుందన్నారు.గౌడసోదరులు పెద్దఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్, జిల్లా అద్యకుడు చిత్తలూరి నారాయణగౌడ్,తందూరి సోమన్న, తునుకునూరి అశోక్, మొగుళ్ళ వెంకన్న మారగాని ముత్తయ్య, మారగాని మారయ్య ,రమేశ్, యాదగిరి, విజయ్, సోమలింగం, సతీష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.





29న చలో కలెక్టరేట్

- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అర్హులైన వారందరికీ గొర్రెలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి కోరారు.మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, మాచారం, లింగాల, దూపహాడ్‌గ్రామాల్లో నిర్వహించిన సమావేశాలు సొసైటీ అధ్యక్షులు మున్న కొములయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికి గొర్రెల పంపిణీ చేయాలని కోరారు. రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకదారుల సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు మున్న కొములయ్య, పేర్ల లింగయ్య, దూబ దేవయ్య, కొమ్ము నాగరాజు, జడ వీరయ్య, దూబని లింగయ్య, మెంతబోయిన చౌడమ్మ, లొడంగి సంజీవరావు, వీరబోయిన సైదులు, పచ్చిపాల వెంకన్న, గుండెబోయిన జాను, మల్లేష్, మల్లమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిలో అక్రమనిర్మాణాలను నిలుపుదల చేయాలని వినతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలోని నర్సయ్యగూడెంలో సర్వేనెంబర్ 92లో గల ప్రభుత్వ భూమిలో అదేగ్రామానికి చెందిన బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడని, అక్రమ కట్టడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని గ్రామానికి చెందిన దళితులు మంగళవారం తహసీల్దార్ సురిగి సైదులుకు వినతిపత్రం అందజేశారు.అధికార పార్టీకి చెందిన వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టుతున్నారని ఆరోపించారు.తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా నిర్మాణాన్ని అడ్డుకోవడం లేదన్నారు. అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేస్తుంటే మున్సిపాలిటీ అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ స్థలం అంబేద్కర్ కమ్యూనిటీ భవన్ నిర్మాణానికి కేటాయించారని తెలిపారు.

పిడుగుపాటుకు ఆరు మేకలు మృతి

నవతెలంగాణ-అనంతగిరి

మండలపరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో మంగళ వారం మధ్యాహ్నం కురిసిన వర్షంతోపాటు పిడుగు పడడంతో జడిగల రంగయ్యకు చెందిన ఆరు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి.మేకల విలువ రూ.80 వేలు ఉంటుందని బాధితుడు వాపోయాడు.తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.



ఎస్ఆర్‌కే గణపతి మహాఅన్నదానానికి మంచిస్పందన

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఎస్ఆర్‌కే అపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. తృతీయ వార్షికోత్సవ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై పరమేష్ ప్రారంభించారు.ప్రశాంత వాతావరణంలో ఇంటి భోజనాన్ని మరిపించేలా ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి అన్నప్రసాదాన్ని తృప్తిగా స్వీకరించారు. కన్నులారా స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ కె గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కందిబండ హరిప్రసాద్,ఎస్ ఆర్ కె రెసిడెన్సి కమిటీ అధ్యక్షుడు భువనగిరి అంజయ్య , కమిటీ సభ్యులు సుంకర క్రాంతి కుమార్, రాచకొండ శ్రీనివాసరావు ,అరిబండి కిరణ్ కుమార్, రావులపల్లి రోశయ్య, కొత్తా లక్ష్మణ్, రాసంశెట్టి రాంబాబు, యీగా శ్రీనివాస రావు,ఓరుగంటి భాస్కర్, నీలా శ్రీనివాస్ , శ్రీరామ్ సత్యనారాయణ, అరబండి వెంకటేశ్వరరావు, ఆదినారాయణ ,రామోజీ , వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 4న గౌడ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలకేంద్రంలో అక్టోబర్ 4న సూర్యాపేటలో జరగబోయే గౌడ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు.మండలకేంద్రంలోని మంగళవారం సమ్మేళనసభపై ప్రచారం నిర్వహించారు.అనంతరం జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ తల్లి వీరభద్రమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు సోమన్నగౌడ్, ఉపాధ్యక్షులు శిగ జానయ్యగౌడ్, సంయుక్త కార్యదర్శి తాడూరి సైదులుగౌడ్, జిల్లా కార్యదర్శి జలగం మల్లేష్‌గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు గుణగంటిభిక్షంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ రాపోలు నరసయ్య అన్నారు.మంగళవారం నేరేడుచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం ఆరోగ్యం మహిళా కార్యక్రమం అన్నారు.తెలంగాణలోని ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారని తెలిపారు.వచ్చిన అవుట్ పేషెంట్స్‌కు పలు రకాల సూచనలు,సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగిని, డాక్టర్ శృతి, సూపర్వైజర్ జయమ్మ స్వాతి, ల్యాబ్ టెక్నీషియన్ ఎం.సునీత, ఏఎన్ఎంలు పుష్పావతి, రేణుక, సునీత, నాగమణి, మమత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

గద్దరన్న యాదిలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఓయూ జేఏసీ అధ్యక్షులు కందుల మధు, టీఎస్‌యూ ప్రెసిడెంట్ శ్రీకాంత్ కోరారు. మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా అమరవీరుల స్ఫూర్తి ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. గద్దరన్న స్మృతిలో అమరవీరులను స్మరిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 6 మండలాల కో ఆర్డినేటర్లు పోలంపల్లి బాబు, రేపాకుల నరేష్, మోసిన్ బేగ్, అనిల్,పాల్గొన్నారు.

29న బైక్‌ర్యాలీ

నవతెలంగాణ-కోదాడరూరల్

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఈనెల 29వ తేదీన పట్టణంలో విష్ణురామ్ థియేటర్ నుండి శ్రీరంగాపురం స్టేజి వరకు ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, పార్లమెంట్‌కమిటీ ఉపాధ్యక్షులు కొల్లు నర్సయ్య, పట్టణ అధ్యక్షులు జనపనెని కృష్ణారావు, చిలుకూరు, నడిగూడెం, మోతే మండలాల కమిటీ అధ్యక్షులు సాతులూరు గురవయ్య, దొంతగాని శ్రీనివాస్, దోసపాటి రాములు, నాగిరెడ్డి వెంకట్‌రెడ్డి, చింతల కొండలు మండవ కోటయ్య మైక్‌నాగులు తదితరులు పాల్గొన్నారు.

పాల కేంద్రాలు, స్వీట్‌హౌస్‌ల్లో తనిఖీ

నవతెలంగాణ - భువనగిరి



భువనగిరి పట్టణంలోని పలు పాల కేంద్రాలు ,స్వీట్ హౌస్‌లను మంగళవారం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్సు లేనివారికి నోటీసులు జారిచేసారు. స్వీట్ హౌస్ అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సెకరించిన శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కరెంట్ స్తంభాలు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం





మండలంలోని పుట్టపాక గ్రామంలో 50 కరెంటు స్తంభాలు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి పుట్టపాక సర్పంచ్ సామల భాస్కర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల అభ్యున్నతి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి గుర్రం పాండురంగం,యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి గజం సత్యనారాయణ,నారాయణపురం మండలం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో రసవత్తర రాజకీయం...

- పైళ్ల శేఖర్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిట్ట బాలకృష్ణారెడ్డి
- మార్పులు చేర్పులతో కార్యకర్తలు అయోమయం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రధాన నియోజకవర్గమైన భువనగిరిలో 2023 సంవత్సరం రసవత్తర రాజకీయాలకు వేదిక కానుంది. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన కుంభ అనిల్ కుమార్ రెడ్డి జూలై నెలలో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వెంటనే చైర్మెన్ పార్టీ నుంచి జిట్టా బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పైళ్ల శేఖర్ రెడ్డి విజయంపై ధీమాతో బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఊపుతో తెలంగాణలో ఎలాగైనా గెలవాలని సునీల్ అండ్‌కనుగోలు టీంతో గెలుపు గుర్రాలపై రెండు మూడుసార్లు సర్వేలు నిర్వహించి ఫైనల్ చేస్తున్నారు. సునీల్ అండ్‌కనుగోలు టీంలో కుంభ అనిల్ కుమార్ రెడ్డికి అనుకూలంగా సర్వే ఫలితాలు రావడంతో స్వయంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ ఎపిసోడ్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంట బీఆర్ఎస్ పార్టీలోకి చాలామంది సర్పంచ్, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు వెళ్లారు. మళ్లీ కుంభం కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో వారు కూడా వీధి లేని పరిస్థితిలో రావాల్సి ఉంది. ఇక్కడ గమ్మత్తైన విషయం ఏమిటంటే నాయకునికి విధేయత ప్రదర్శించడానికి గ్రామస్థాయి నాయకులు తిరగడం బాగానే ఉన్నప్పటికీ, గ్రామాల్లో వారికి ఆదరణ కరువైతుంది. ఈ విషయంపై గ్రామాల్లోని నాయకులు మండల స్థాయి నాయకులు కలవర పడుతున్నారు. అటు ఇటు అంటూ ఎన్నికల నాటికి మన పయనం ఎటువంటి సగటు కార్యకర్త ఆందోళన చెందుతున్న పరిస్థితులలో నేటి రాజకీయాలు కొనసాగుతున్నాయి.

భువనగిరి నియోజకవర్గం గెలుపొందిన అభ్యర్థులు

1957 సంవత్సరం నుంచి భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికలు నిర్వహించగా మొదటగా పిడిఎఫ్ పార్టీ నుంచి రావి నారాయణరెడ్డి (19,165) సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి (11,805) పై విజయం సాధించారు. 1962లో సీపీఐ పార్టీ తరఫున ఆరుట్ల రామచంద్ర రెడ్డి (20,200) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల లక్ష్మారెడ్డి (15,916) పై విజయం సాధించారు. 1967లో కాంగ్రెస్ పార్టీ నుంచి కొండ లక్ష్మణ్ బాపూజీ (28,009) , సీపీఐ నుంచి ఆరుట్ల రామచంద్రారెడ్డి (13,862) పై విజయం సాధించారు. 1972లో కాంగ్రెస్ పార్టీ నుంచి కొండ లక్ష్మణ్ బాపూజీ (29,048) , సమీప అభ్యర్థి సిపిఎం పార్టీ నుంచి కందాల రంగారెడ్డి (13,814) పై విజయం సాధించారు. 1978లో కాంగ్రెస్ పార్టీ నుంచి కొమ్మిడి నరసింహారెడ్డి (42,257), జనతా పార్టీ కొండ లక్ష్మణ్ బాపూజీ (18,835) పై విజయం సాధించారు. 1983లో కుమిలి నరసింహారెడ్డి (26,108) కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి , ఇండిపెండెంట్ అభ్యర్థి (20,068) మీసాల బిక్షపతి పై విజయం సాధించారు. 1985లో టీడీపీ నుంచి ఎలిమినేటి మాధవరెడ్డి పోటీ చేసి (59,841), కాంగ్రెస్ పార్టీ సమీప అభ్యర్థి వరకంతం సురేందర్ రెడ్డి (25,557) పై విజయం సాధించారు. 1989లో ఎలిమినేటి మాధవరెడ్డి (66,228)టీడీపీతరపున పోటీ చేసి , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గర్దాసు బాలయ్య (43,361) పై విజయం సాధించారు. 1994లో టీడీపీ తరఫున రెడ్డి ఎలిమినేటి మాధవరెడ్డి (77,265) రెండవసారి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముదుగుల నర్సారెడ్డి (33,746) పై విజయం సాధించారు. 1999లో టీడీపీ తరఫున ఎలిమినేటి మాధవరెడ్డి (62,502) మూడోసారి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి అందెల లింగం యాదవ్ (54,133)పై విజయం సాధించారు. 2004లో టీడీపీ తరఫున ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి (66,602) పోటీ చేసి, టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆలయం నరేంద్ర (49,066) పై విజయం సాధించారు. 2009లో టీడీపీ తరఫున ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి (53,073) రెండవసారి పోటీ చేసి ఇండిపెండెంట్ అభ్యర్థి జిట్ట బాలకృష్ణ రెడ్డి (43,720) పై విజయం సాధించారు. 2014లో టీఆర్ఎస్ తరఫున పైల శేఖర్ రెడ్డి (54,686) పోటీ చేసి యువ తెలంగాణ పార్టీ అభ్యర్థి జిట్ట బాలకృష్ణ రెడ్డి (39,270)పై విజయం సాధించారు. 2018 సంవత్సరం ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ తరపున పైల శేఖర్ రెడ్డి (85,476) రెండవసారి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి (61,413) పై గెలుపొందారు.

హ్యాట్రిక్ విజయం పైళ్ల ధీమా

2014 ఎన్నికలలో చింతల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో గెలుపొందినట్లు, 2018 ఎన్నికల్లో ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి సహకారంతో గెలుపొందినట్లు భువనగిరి నియోజకవర్గం లో చర్చ జరుగుతుంది. ప్రస్తుతం భువనగిరి నియోజకవర్గంలో జరగబోయే ఎన్నికలలో హ్యాట్రిక్ విజయం కోసం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అంతర్గత ప్రణాళికలతో , అంతుచిక్కని విజయాలతో విజయంపై ధీమా కనబరుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నేత కుంభం అనిల్ కుమార్ రెడ్డి కర్ణాటక గాలి తెలంగాణ కాంగ్రెస్కు తాకడంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో గెలిచి నిలుస్తుందని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

గెలుపు ఓటములను ప్రభావం చేసే నాయకులు....

బీఆర్ఎస్ పార్టీలో భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి తో పాటు మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి తనయుడు ప్రస్తుత జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నిస్తుండగా , కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశించి బంగపడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన చింతల వెంకటేశ్వర్ రెడ్డి తనకు కూడా ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరుతున్నారు. వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ కోనపురి కవితకు రెండోసారి మార్కెట్ కమిటీ చైర్మెన్‌పదవి లభించకపోవడంతో ఆ వర్గం నేతలు ఎమ్మెల్యే పై గుర్రుగా ఉన్నారు. 2001 సమయంలో పనిచేసిన ఉద్యమ నాయకులను చిన్నచూపు చూస్తున్నారని అపవాదు ఎమ్మెల్యే కుంది. అడ్డంకులను అధిగమిస్తే భువనగిరి ఎమ్మెల్యే మూడోసారి హ్యాట్రిక్ కొట్టే అవకాశం లేకపోలేదు.

ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే కుంభం, కోమటిరెడ్డి వర్గాలతో పాటుగా బిసీ నినాదం ఉంది. బీసీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, తంగిలపల్లి రవికుమార్, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ తో పాటుగా మరి కొందరు ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ పార్టీ ఇటీవల రాష్ట్ర నాయకత్వంలో చోటు చేసుకున్న పరిణామాలతో డీలపడింది. ఇక సీపీఐ(ఎం) విషయానికి వస్తే ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ముందుకు సాగుతుంది.

మార్పులు చేర్పులతో కార్యకర్తల అయోమయం....

ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో ఎమ్మెల్యే క్యాండిడేట్లు అటు ఇటు పార్టీలలోకి వెళ్లడంతో కింది స్థాయి కార్యకర్తలు అయోమయం చెందుతున్నారు. గ్రామాల్లో పార్టీల మధ్యన వర్గ పోరు అధికంగా ఉంటుంది. పై స్థాయి నాయకులు పార్టీ మారిన ంత ఈజీగా గ్రామాల్లో పరిస్థితి ఉండదు. నాయకులు మారినప్పుడు గ్రామాలలో ముఖ్యమైన నాయకులు మారాల్సిన పరిస్థితి నెలకొనడంతో మారారు. మళ్లీ పరిస్థితులు అనుకూలించడంతో సొంతగూటికి రావడంతో మళ్లీ రావాల్సి రావడం ప్రజలకు ఏం చెప్పాలో తెలియని పరిస్థితుల్లో కిందిస్థాయి నాయకులు ఉన్నారు. ఇక భువనగిరి బిగ్ ఫైట్ లో ఎవరు గెలిచి, నిలుస్తారనేది ఎన్నికల్లో తేలనుంది.

వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు . వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతి పురస్కరించుకొని మంగళవారంకలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు. వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని, వారి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్. జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ భాస్కరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణ రెడ్డి, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, బిసి సంఘాల ప్రతినిధులు జూకంటి ప్రవీణ్ కుమార్, కొడాలి వెంకటేశ్ యాదవ్, రత్నపురం పద్మ, సురేశ్, అధికారులు పాల్గొన్నారు.

భువనగిరి : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జడల అమరేందర్ గౌడ్ ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, సంస్థ కార్యదర్శి ఎం.సుధీర్ సిబ్బంది,పాఠకులు పాల్గొన్నారు.

బీఎస్పీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి బండారి రవివర్ధన్, జిల్లా మహిళ కన్వీనర్ పసునుది సంతోష, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నంపట్ల బాలస్వామి, జిల్లా కోశాధికారి వడ్డేపల్లి దాసు,ఈసి నెంబర్ కోరబోయిన పాండు, భువనగిరి నియోజకవర్గ మహిళ కన్వీనర్ పల్లెర్ల లలిత, బొమ్మలరామరం మండల అధ్యక్షులు సల్ల భిక్షపతి, భువనగిరి పట్టణ అధ్యక్షుడు బర్రె నగేష్, బూర్గుపల్లి ప్రవీణ్, తప్పటి ఆంజనేయులు, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

గొంగిడి దంపతుల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-ఆలేరు టౌన్



పట్టణ కేంద్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం సోమవారం సర్వేనెంబర్ 1026లో ఎకరం 10 గుంటల భూమిని ఆలేరు శాసనసభ్యురాలు,గొంగిడి .సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి. మహేందర్ రెడ్డి ఇచ్చినందుకు వారి చిత్రపటానికి జర్నలిస్టులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు హనుమకొండ.ఉపేంద్ర చారి, యేలు గల.కుమారస్వామి, ఆరె. భాను ప్రసాద్, కుళ్ల.సిద్దులు, ఎండి. షానుర్ బాబా , శనిగరం. శ్రీనివాస్, గుండు.మహేందర్, ములకల. రవికుమార్, పూజారి. కుమారస్వామి, మల్లిగారి. శ్రీనివాస్ , చింతకింది.వెంకటేశ్వర్లు, చింతకింది. కృష్ణ, ఆరే.సాయి కుమార్, దడిగ.రమేష్, సీసా. సాయికుమార్ , జూల. శ్రీధర్, ఉపేందర్, నరేష్ , గుండు మధు, గంగాధరి.శ్రవణ్ కుమార్, సిరిగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటియూ అధ్వర్యంలో మంగళవారం ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాదికారి దోనూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయనందున అక్టోబర్ 5నుండి సమ్మెకు దిగుతామని నిర్ణయనించినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో జేఏసీ నాయకులు వెంకటేశం గాలయ్య ఉషయ్య ఉన్నారు.



మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

నవ తెలంగాణ -భువనగిరిరూరల్

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ .శ్రీను డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.మల్లేశం, ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజ్,నాయకులు యం ప్రసాద్ ,రమేష్ ,కృష్ణ , సంపత్ కుమార్,మహేష్ , యాదగిరి, కర్ణకార్, అశోక్,భాస్కర్ ,మహేందర్,ఎస్ జంగయ్య సురేష్ పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు



రాజాపేట: ప్రభుత్వం కేటాయిస్తున్న దళిత, బీసీ, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాలను అర్హులైన వారందరికీ ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా సంక్షేమ పథకాలను అందజేయడంలో అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. లబ్దిదారులను గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, మండల కార్యదర్శి బబ్బురి శ్రీనివాస్, నాయకులు కటికల రామచంద్రం, పబ్బోజు రాధమ్మ ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల పట్ల మొండి వైఖరి వీడాలి



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

అంగన్వాడీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి వీడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెశిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించి మాట్లాడారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామా కుమారి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అంజయ్య వెంకటేశం, మండలంలో ఉన్న ఆయాలు టీచర్లు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : అంగన్వాడి టీచర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆలేరు మండల అధ్యక్ష ,కార్యదర్శులు జూకంటి. పౌల్ , బొమ్మకంటి .లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శిబిరం వద్ద దాత పాలగుండ్ల స్వామి సౌజన్యంతో అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనమివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి , గంగుల. రమ, పద్మ ,లక్ష్మి ,మండల కన్వీనర్ సంఘీ రాజు , కేతవతు లక్ష్మి , శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని చేపట్టిన సమ్మెనుకు మంఘళవారం టీపీసీసీ బీర్ల ఐలయ్య మద్దతు తెలిపారు. మంగళవారం బీర్ల ఐలయ్య సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఖర్చుల నిమిత్తం కోసం పదివేల రూపాయలను విరాళం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, గంధ మల్ల. అశోక్,జిల్లా. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం. పద్మా వెంకటస్వామి, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ. ఎజాజ్, పద్మా వెంకటస్వామి, మల్లయ్య యాదగిరి,బీజని. భాస్కర్, శ్రీశైలం, ఉప్పలయ్య నరసింహులు పాల్గొన్నారు.

పట్టణంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, ఆలేరు అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్‌మాట్లాడారు. కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి. వెంకటేశు సమ్మె కి మద్దతు తెలిపారు.ఈ

కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిజూకంటి పౌలు, ఆ సంఘం మండల అధ్యక్షులు, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ , మండల కార్యదర్శి సంగీరాజు, గంగుల రమ, లక్ష్మి పద్మ, సంపూర్ణ, విజయ ,శాంత ,సరిత, సిహెచ్ సరిత, ఉపేంద్ర ,నరసమ్మ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని సీపీఐ సీనియర్ నాయకులు గూడూరు అంజి రెడ్డి అన్నారు మంగళవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులతో కరోనా సమయంలో అనేక సేవలు చేయించుకొని వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా 26 వేల ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునంద వసంత ప్రమీల పారిజాత రుక్మిణి మంగ మంజుల శశిరేఖ సంతోష లక్ష్మమ్మ మంగ పరమేశ్వరి కవిత రాణి పాల్గొన్నారు

బీబీనగర్ : అంగన్వాడీ ఉద్యోగులపై అధికారుల వేధింపు లు ఆపాలని సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారంఅంగన్వాడీ ఉద్యోగులు సమ్మె శిబిరం నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా బయలుదేరి విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో షాహేద, ధనలక్ష్మి, శోభారాణి, పద్మ, విశాల, లక్ష్మి ,సుజాత, రేణుక, రాధిక ,లక్ష్మీ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు కనీస వేతనాలు అమలుచేయాలని కోరుతూ మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి టీచర్లు, ఆయాలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా మాట్లాడారు. టీచర్లకు 26వేలు, ఆయాలకు 18వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సఫియా, జయప్రద, సుజాత, అయిలమ్మ జయలక్ష్మీ, నజీమున్నీసా, అమృత, ఉపేంద్ర, వసంత, రమ్య, కరుణ, పారిజాత పాల్గొన్నారు.

రాజాపేట: మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుటఅంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ మండల యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్ మద్దతు తెలిపారు. అదే విధంగా ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నెమలి మహేందర్ గౌడ్ , వెంకటాపురం ఎంపిటిసి ఎర్రోళ్ల బాబు స్వరూప, రాజాపేట టౌన్ అధ్యక్షులు నవీన్ కుమార్ మేడిశెట్టి సురేష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ , నరసింహ ,వీరయ్య, నరసింహులు, బేగంపేట పాండు , తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పై గవర్నర్ తమిళసైకి వివక్ష ఎందుకో..?



నవతెలంగాణ-మోత్కూర్

గవర్నర్ తమిళసై గవర్నర్‌లా కాకుండా బీజేపీ క్రియాశీల సభ్యురాలుగా పని చేస్తున్నారని, ఆమెకు తెలంగాణపై వివక్ష ఎందుకొనని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రి అనిల్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి తన పదవిని మరచిపోయి ప్రతిపక్షంలో ఉన్నట్లు వ్యవహరిస్తున్నారని, యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బిల్లు, ఆర్టీసి బిల్లులను, ఇప్పుడు ఎమ్మెల్సీ ప్రతిపాదనలను తిరస్కరించడం వారి పైశాశికత్వానికి అద్దం పడుతుందని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల మీద గవర్నర్ కక్ష సాధిస్తున్నట్టుగా ఉందని, ఆర్టికల్ 175(5) ప్రకారం తిరస్కరించామని చెప్తున్నప్పుడు గవర్నర్ గా ఆమె ఎలా నియమించబడ్డారని, తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలుగా ఉండి నేరుగా గవర్నర్ పదవికి రాలేదా అని ప్రశ్నించారు. ఇటీవల ఉత్తరప్రదేశ్, కర్ణాటకలో పొలిటికల్ గా ఉన్నవారికి ఎమ్మెల్సీలుగా ఎలా నియమించారని, అక్కడో రూల్ ఇక్కడో రూలా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ పార్లమెంట్ లో అవకాశం దొరికినప్పుడల్లా తెలంగాణపై విషం చిమ్ముతున్నారన్నారు. గవర్నర్ ఇదేవిధంగా ప్రవర్తిస్తే రానున్న రోజుల్లో ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందిని, ఇకనైనా విధానాలను మార్చుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బోడ శ్రీను, నల్ల ప్రభాకర్, గుంటి దేవా, దబ్బెటి శైలజ , ఇంద్రజ్యోతి, మర్రి ఆనందం , కుసంపల్లి నర్సింహ, గుంటి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

దివీస్ లాబోరేటరీస్ ఫ్యాక్టరీని సందర్శించిన యుఎస్ఎఫ్‌డీఏ ఉన్నతాధికారులు

నవతెలంగాణ-చౌటుప్పల్



హైద్రాబాద్, ఇండియా యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డాక్టర్ రాబర్ట్ ఎం, కాలిఫ్, ఇండియా కంట్రీ డైరెక్టర్ డాక్టర్ సారామెక్‌ములేన్ మరికొంతమంది అధికారులు మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఫ్యాక్టరీని సందర్శించడం ఆనందంగా ఉన్నట్టు తెలిపారు. దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ నియమ నిబంధనలకు అనుగుణంగా స్థిరమైన మార్గంలో వంద కంటే ఎక్కువ దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులను నిబద్ధతతో సరఫరా చేస్తుందన్నారు. ఫార్మాసూటికల్ పరిశ్రమలోనే తనదైన ముద్ర వేసుకొని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు. తక్కువ సమయంలో భారీ స్థాయిలో ఉత్పత్తులను సరఫరా చేయడంలో నమ్మకమైన ఏపీఐ తయారీ సరఫరాదారుగా తమ వంతు పాత్ర పోషిస్తూ ముఖ్యమైన సందర్శనలో పాల్గొనడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఫార్మాసూటికల్ పరిశ్రమను ప్రభావితం చేసే క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో పాలుపంచుకోవడానికి ఎదురు చూస్తున్నామని ఫ్యాక్టరీ సీఈఓ డాక్టర్ కిరణ్, ఎస్.దివి తెలిపారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు సహకారం

నవతెలంగాణ-చౌటుప్పల్



చదువు, క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సహాయ సహకారం అందిస్తానని పాలకుర్ల శివయ్యగౌడ్ ఫౌండేషన్ చైర్మెన్ పాలకుర్ల మురళి తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కేజీబీవీలో చదువుతున్న విద్యార్థినులు యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు ఆయన మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. ప్రేరణ కలిగించే వివిధ పుస్తకాలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె.భవానీ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మారుతున్న ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు

నవతెలంగాణ నకిరేకల్

మన ఊరు మనబడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని తిప్పర్తి రోడ్ లో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, దళిత బంధు జిల్లా కోఆర్డినేటర్ దైద పరమేశం, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఐటీ హబ్‌లకు మూలం కేసీఆర్, కేటీఆర్‌లే

- దేశానికి రోల్ మోడల్ కేసీఆర్ విజన్
- అక్టోబర్ 2 న యువత కల నెరవేరబోతుంది
- ఐటీ హబ్ రావడం సంతోషకరం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అయితే తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసిన గొప్పతనం ఐటీ మంత్రి కేటీఆర్‌ది అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న ఐటీ హబ్‌కు టాస్క్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్వీ కళాశాలలో ఐటీ కంపెనీలు నిర్వహించిన జాబ్‌మేళాలో ఆయన మాట్లాడారు.పట్టణ ప్రాంతాల్లో సైతం ఐటీ హబ్ ఏర్పాటుకు మూలం కేసీఆర్, కేటీఆర్‌లేనన్నారు.ఉద్యమ సమయంలో చేసిన ఉపన్యాసాలు నేడు నిజం అయ్యాయనితెలిపారు.2018 ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఎన్నికల హామీ నెరవేర్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ విజన్ దేశానికే రోల్‌మోడల్ అన్నారు.ప్రపంచ దేశాలను ప్రభావితం చేయగల విజ్ఞానం,పరిపాలన దక్షిత కేటీఆర్ సొంతమని పేర్కొన్నారు.దేశానికి ఐటీ మినిస్టర్ కేటీఆర్ అని ఇతర దేశస్థులు భావనే దీనికి నిదర్శనమని చెప్పారు. కేసీఆర్‌కు ఉన్న పరిపాలన దక్షతే దేశంలో ఐటీలో అగ్రస్థానంలో ఉన్న కర్నాటకను తెలంగాణ వెనక్కు నెట్టిందన్నారు.త్వరలో సూర్యాపేట యువత కల నెరవేర బోతుందన్నారు.ఇంటి దగ్గరే ఉండి ఐటీ ఉద్యోగం చేసుకునే అవకాశం సూర్యాపేట యువతకు దక్కబోతుందన్నారు.ఎన్నో ఆశలతో ఉద్యోగాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రాంతాల్లోని యువత కోసమే ఐటీ హబ్‌ను విస్తరించడానికి కారణమన్నారు.జాబ్‌మేళాకు వచ్చిన విశేష స్పందన దృష్ట్యా మరోసారి జాబ్ మేళాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఐటీలో హైదరాబాద్ తర్వాత స్థానం సూర్యాపేటే అన్నట్టుగా ఐటీ పరిశ్రమను అభివృద్ధి చేస్తామన్నారు.రాబోయే ఐదేండ్లలో 5 వేల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఐటీని సూర్యాపేటలో విస్తరిస్తామన్నారు.అక్టోబర్ 2న సూర్యాపేట యువత కల నెరవేరబోతుందన్నారు. జాబ్‌మేళాలో ఉద్యోగాలు వచ్చిన వారు అదృష్టవంతులైతే, రాని తమ నైపుణ్యాన్ని పెంచుకొని ఇంకా పెద్ద ఉద్యోగాలు సాధించడానికి వచ్చిన అవకాశంగా బావించాలన్నారు.

సకల సౌకర్యాల ఐటీ హబ్

సూర్యాపేట ఐటీ హబ్ నుండి తమ కార్యకలాపాల నిర్వహణకు అతి తక్కువ కాలంలోనే 15 కంపెనీల ముందుకు రావడం సంతోషదాయక మన్నారు. రాబోయే రోజుల్లో కంపెనీల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు తీసిపోని విధంగా సకల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.24 గంటల భద్రత, సూర్యాపేట నుండి ఐడియా వరకు ఉచిత రవాణా సౌకర్యం, హై స్పీడ్ ఇంటర్నెట్, ఇలా సకల సౌకర్యాలు కల్పించే బాధ్యత తమ ప్రభుత్వానిదేనన్నారు.నిరుద్యోగ యువత ఐటీ రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ సెంటర్‌నూ ప్రారంభిస్తామన్నారు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ల నడుమ వారధిలా ఉన్న సూర్యాపేటలో రాబోయే ఐటీ హబ్ రెండు రాష్ట్రాల ప్రజలకు తలమానికంగా నిలుస్తుందన్నారు.

ప్రభుత్వ పథకాలపై విచారణ జరిపించాలి

- పథకాలన్ని అధికార పార్టీ అనుయాయులకేనా
- లబ్ధిదారుల ఎంపిక లో గ్రామ సభల ఊసే లేదు
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేలు
- సీపీఐ(ఎం) ఎండి. జహంగీర్

నవతెలంగాణ - భువనగిరి



రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న పథకాలపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకా లేక బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం భువనగిరిలో ప్రభుత్వ పథకాల అమలు విషయంలో రాజకీయ జోక్యం అరికట్టి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలు అమలయ్యే విధంగా చూడాలని ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దళిత బంధు, సామాజిక తరగతులకు ఆర్థిక సహాయం, గృహలక్ష్మి పథకంలో బీఆర్ఎస్ నాయకుల జోక్యం పెరిగి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందకుండా పోతున్నాయన్నారు. ఈ పరిస్థితి గతంలో ఎన్నడూ లేదన్నారు. గ్రామాల్లో అనేకమంది దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న కుటుంబాలు ఉన్నాయన్నారు. వీరిని ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తించకుండా అధికార పార్టీకి సంబంధించిన నాయకులకు కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనంగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో జిల్లా అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమై అధికారులు ఉత్సవ విగ్రహాలుగా మారారన్నారు.గ్రామ పంచాయతీల పాత్ర ఈ పథకాల అమలులో శూన్యమన్నారు. ప్రభుత్వ పథాకాలలో నాయకుల జోక్యం పెరిగిందన్నారు. పథకాలకు అర్హులు దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలన్నింటిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన నిర్వహించిన నిరసన దీక్షలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, సిరిపంగి స్వామి, దయ్యాల నరసింహ మాయ కృష్ణ ,బొల్లు యాదగిరి ,మద్దెల రాజయ్య ,ఎండి పాషా, జల్లల పెంటయ్య ,బొడ్డుపల్లి వెంకటేష్, గుంటూర్ శ్రీనివాస్చారి ,గుండు వెంకటనర్సు, గంగదేవి సైదులు, బండారు నరసింహ, మద్దెపురం రాజు, బొలగని జయరాములు, గడ్డం వెంకటేష్, ఎంఏ ఇక్బాల్ ,వనం ఉపేందర్,ప్రజా సంఘాల నాయకులు వనం రాజు, ఈర్లపల్లి ముత్యాలు, కల్లూరి నాగమణి, బొడ భాగ్య, అనాజిపురం సర్పంచ్ ఏదునూరి మల్లేష్, వెల్లంకి ఎంపిటిసి కూరెల్ల నరసింహాచారి, వడ్డేబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలి

- డీఎంహెచ్‌ఓ హర్షవర్ధన్

నవతెలంగాణ-కోదాడరూరల్



దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ హర్షవర్ధన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గుడగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో దోమల ద్వారా వ్యాపించి వ్యాధుల పైన వాటిని అరికట్టుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు డెంగ్యు జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు.దోమతెరలు వాడాలన్నారు. దోమలు కుట్టకుండా చిన్నపిల్లలకు దుస్తులు, శరీరం మొత్తం కప్పి ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నిరంజన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కీటక జనతా వ్యాధులజిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాహితీ, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ నాజియా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంబటి పద్మ, కౌన్సిల్ లలిత, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు,వార్డ్ ఆఫీసర్,వార్డ్ జవాన్లు ,ఆశా కార్యకర్తలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ పోరాటం అందరికీ ఆదర్శం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చాకలి ఐలమ్మ పోరాటం అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం చిన్న కొండూరులో రజక రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్యే చేతులమీదుగా చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కణిక మన తెలంగాణ వీర వనిత చిట్యాల(చాకలి)ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారాస మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, చిన్న కొండూరు ఎంపిటిసి వెంకటేశం,మాజీ ఎంపిటిసి బూరుగు కృష్ణారెడ్డి,భారాస చిన్న కొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు చెక్క శ్రీనివాస్,ఢిల్లీ మాధవరెడ్డి,ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,బాతరాజు యాదయ్య,చెక్క విశ్వనాథం,వార్డు మెంబర్లు బోయిని నర్సింహ యాదవ్,బండ్ల శ్రీకాంత్,బండ్ల భాగ్యమ్మ,దోర్నాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

శోభ యాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

- నిఘా నీడలో నిరంతర పర్యవేక్షణ
- 600 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు
- నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల ఏర్పాట్లు
- వివరాలను వెల్లడించిన ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రెవెన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్,విద్యుత్ , అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిమజ్జనం లో ఎలాంటి సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల ఏర్పాటు.. చర్యలు తీసుకుందని జిల్లా యస్.పి అపూర్వ రావ్ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటివి కెమెరాలతో పాటు ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఈ మేరకు మంగళవారం వివరాలను వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసిన పోలీసులు తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటారు. నాగార్జునసాగర్, వాడపల్లి తదితర ప్రాంతాలలో (14వ మైలురాయి మినహా) నిమజ్జనానికి 14 అడుగులకు పైబడిన విగ్రహాల కోసం ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని 12 అడుగులకు పైబడిన విగ్రహాలను చర్లపల్లి భీమసముద్రంలో, మిగతా విగ్రహాలను వల్లభరావు చెర్వులో నిమజ్జనం చేయనున్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ నిఘా పెట్టామని తెలిపారు.

సిసిటివి కెమెరాల పర్యవేక్షణ లో శోభ యాత్ర...

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్గొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ, దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది. జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సుమారు 3979 సీసీ కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామనితెలిపారు.

శోభాయాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయి...

జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన నల్గొండ పట్టణంలోని భీమ సముద్రం, వల్లభరావు చెర్వు,మిర్యాలగూడ వాడపల్లి, నాగార్జునసాగర్, అడవిదేవులపల్లి,దేవరకొండ కొండబిమనపల్లి, పెద్ద మునిగల్, డిండి,వద్ద పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి,ఫ్లడ్ లైట్లు, పోలీసు పికెట్లు ఏర్పాటు చేశామని,నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంటారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా ఆన్‌లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

నిమజ్జన భద్రత కోసం 600 మంది సిబ్బంది...

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ బారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఒక ఎస్పీ, ఒక ఏ ఎస్పీ , ఐదుగురు డీఎస్పీలు, 16 మంది సీఐలు, 50 మంది ఎస్సైలు, 534 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు, ఏఆర్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించనున్నారు. వీరికి మద్దతుగా ప్రతి సబ్ డివిజన్ నుంచి 50 మంది చొప్పున మూడు డివిజన్ల నుంచి 170 మంది పోలీసు వాలంటీర్లు కూడా ఈ గణేష్ నిమజ్జన శోభాయాత్ర సభలో పాల్గొంటారు.

గ్రామ పంచాయతీల్లో పెండింగ్ పనులు లేకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



గ్రామ పంచాయతీల్లో పెండింగ్ పనులు లేకుండా చూడాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తన ఛాంబర్లో జిల్లా పంచాయతీ అధికారులతో సమావేశమై గ్రామాల్లో నడుస్తున్న పనులను సమీక్షించారు. గ్రామ పంచాయతీల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ఈనెలాఖరు వరకు టాక్స్ వసూళ్లు పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీల లోని ట్రాక్టర్ల నెలవారి వాయిదాల చెల్లింపులు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి సునంద, డివిజనల్ పంచాయితీ అధికారులు సాధన, యాదగిరి, అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందొద్దు..

నవతెలంగాణ- మునుగోడు ..

రుణమాఫీ లిస్టులో పేరు లేదని రైతులు ఆందోళన చెందొద్దని అర్హులైన ప్రతి రైతుకు ఐదు రోజులలో తమ రుణమాఫీ జమ చేసే విధంగా కృషి చేస్తామని లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్ , వరంగల్ జోనల్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు . మంగళవారం మండలంలోని కొంపెల్లి , మునుగోడు కెనరా బ్యాంక్ లో రుణాలు పొందిన రైతులతో సమావేశమయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ అధికారులు అకౌంట్ నెంబర్ కు ముందు జీరో ఎంటర్ చేయకపోవడంతో లక్ష ఇరవై మంది రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యి రిటన్ వెళ్లాలని తెలిపారు . చిట్యాల మునుగోడు మండలలో ఉన్న బ్యాంకుల్లో మాత్రమే ప్రధానంగా ఈ సమస్య ఏర్పడినదని ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు . కొంపెల్లి బ్యాంకులో బ్యాంక్ వినియోగదారులకు అవసరమైన ఫ్యాన్లు , ఏటీఎం , బ్యాంకు లోనే లాకర్ సౌకర్యం కల్పించాలని బ్యాంక్ అధికారులను రైతులు కోరారు బ్యాంక్ అధికారులు సానుకూలంగా స్పందించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాల ఎంకన్న యాదవ్ . బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపర్తి సురేందర్ , రైతులు తదితరులు ఉన్నారు

జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- కలెక్టరేట్ ధర్నాలో జేపీసీ చైర్మన్ చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



గ్రామపంచాయతీ కార్మికుల 34 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ రాష్ట్ర కమిటీలు మేరకు జిల్లా కేంద్రంలో డైట్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి భారీ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 34 రోజుల సమ్మె సందర్భంగా వేతనాలు పెంచుతామని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, సమస్యలన్నీ పరిష్కరించడానికి 15 రోజులు టైం కావాలని సమ్మె విరమింప చేసి ఏ సమస్య పరిష్కరించకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో కనీస వేతనం రూ.19వేలు పెంచాలని కోరారు. వీటి అమలుకు అక్టోబర్ 1న చలో హైదరాబాద్ అప్పటికీ స్పందించకపోతే అక్టోబర్ 2వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతపాక వినోద్ కుమార్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న,జేఏసీ జిల్లా నాయకులు పొన్న అంజయ్య, నడుకుల బిందెల నరసింహ, పి. సర్వయ్య, ఎండి. జహీర్, ఏర్పుల సైదులు,కె. మంగారెడ్డి,ఇరిగి ఎల్లేష్, ఎరగాని లింగయ్య,ఏ. కోటయ్య, సైదులు, ఎర్ర అరుణ, మరియమ్మ, హరికృష్ణ స్వామి యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చెరువుగట్టు హుండీ ఆదాయం రూ. 60లక్షలా22100

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతీజడలరామలింగేశ్వర స్వామి దేవస్థానము, లో భక్తులు సమర్పించిన కానుకల హుండీని , మంగళవారము లెక్కించారు. గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయము రూ.10,74,000/లు , గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయము రూ. 49,48,100/- లుమొత్తం 92 రోజులకుగాను రూ. 60,22,100/- లు (అక్షరాలా అరవై లక్షల ఇరవై రెండు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) లు, అన్నదాన హుండీ ఆదాయము రూ. 97,900/- లు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, . పేర్కొన్నారు ఇట్టి హుండీల లెక్కింపు కార్యక్రమంలో నల్లగొండ దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనరు శ్రీ కె. మహేంద్రకుమార్, , దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్. వెంకటలక్ష్మి, నందిగామ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, నల్లగొండ హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు సిబ్బంది ,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

29న నకిరేకల్‌కు మంత్రుల రాక



నవ తెలంగాణ- నకిరేకల్

ఈనెల 29న నకిరేకల్ కు మంత్రులు హరీష్ రావు జగదీశ్ రెడ్డిలు రానున్నారు కట్టంగూరు మండలంలోని చెరువు అన్నారం గ్రామంలో రూ.101.62 కోట్లతో నిర్మిస్తున్న ఐటి పాముల ఎత్తిపోతల పథకానికి, రూ 5. 70 కోట్లతో నిర్మించే డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం పట్టణంలో పిఆర్టియు భవనం, గ్రంథాలయం, ఎస్ టి ఓ కార్యాలయ భవనాలను ప్రారంభించనున్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మినీ స్టేడియంలో సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి తో పాటు ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అవయవదానంతో జీవిత అనంతరమూ జీవించే అవకాశం



అనంతగిరి:అవయవదానం జీవిత అనంతరం కూడా జీవించగలిగే అవకాశం ఉందని డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అవయవదానం చేయాలని ప్రజలను కోరారు.అవయవ దానం వల్ల కనీసం 8 మందికి పునర్జన్మ ఇచ్చినట్టవుతుందన్నారు.ప్రతి ఒక్కరూ అవయవాదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.అనంతరం అవయవాలు దానం చేయడానికి ముందుకొచ్చిన ఆరోగ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ముందుకొచ్చిన దాతలను అభినందించారు. అవయవదానం ప్రతిజ్ఞ నమోదు చేసుకోవడానికి ఐదు సులభమైన దశలు ఉన్నాయన్నారు.NOTTO వెబ్‌సైట్ సందర్శించి https:/notto. abdm.gov.in/pledge-registry అవయవదానం ప్రతిజ్ఞపై క్లిక్ చేయాలని సూచించారు. అనంతరం ఆధార్ కార్డుకు లింక్ చేసిన ఫోన్ నెంబర్‌తో ధృవీకరించాలన్నారు.మన శరీరంలో ఏ భాగం దానం చేయదలచినామో దానిని సెలెక్ట్ చేసుకోవాలని, తర్వాత ఆధార్‌కార్డు నెంబర్‌ను ఉపయోగించి కార్డు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.అవయవదానం ప్రతిజ్ఞ విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే గ్రామాలలో అవయవదానం చేయాలనుకునేవారు తమ ఆరోగ్య కార్యకర్తల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళావతి, విజయకుమార్ శ్రీదేవి శైలజ, మహేష్, మంజుల, రాధా, మహేశ్వరి, గీత, పద్మావతి రమాదేవి జ్యోతి శైలజ రమ తదితరులు పాల్గొన్నారు.

2లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలం హన్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జడల సత్యనారాయణ కొన్నినెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆ పార్టీ ప్రమాద బీమా పథకం కింద రెండు లక్షల రూపాయల చెక్కును మంగళవారం జడల లతా కి మండల అధ్యక్షులు జనగాం పాండు, జెడ్పీటీసీ సూబ్బురు బీరు మల్లయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీ పోరం మండల అధ్యక్షులు సామల వెంకటేశం, మాజీ సర్పంచ్ హనుమ గంటి వెంకటేష్, నాగపురి కృష్ణ, సీనియర్ నాయకులు సింగిరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు పండుగ సురేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

నవతెలంగాణ భూదాన్‌పోచంపల్లి



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నేడు జరిగే కలెక్టర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పోచంపల్లి ఎంపీడీవో సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ చాంద్ పాషా కొమ్ము లింగస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు సిరిపంగి యాదగిరి కొండమడుగు ఉపేందర్ పాల్గొన్నారు.

హీటెక్కిస్తున్న... రాజకీయాలు



అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అటు నుంచి ఇటు ఇటు నుంచి అటు జంపింగ్‌లు చేసుకుంటూ నేతలు కండువాలు మార్చుకుంటున్నారు. ఎప్పుడు ఎవరు ఏ పార్టీ మారుతారో తెలియని పరిస్థితి ఉమ్మడి నల్గొండ జిల్లాలో నెలకొంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో అధికార బీఆర్ఎస్ పార్టీ 12 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించగా, కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో తీవ్ర కసరత్తు చేస్తుంది. అధికార పార్టీలో అసంతృప్తులు పార్టీలు మారుతున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్లో కచ్చితమైన హామీ ఇస్తేనే పార్టీలో చేర్తామంటూ నిబంధనలు పెడుతున్నారు. అక్కడ కూడా స్పష్టమైన హామీ రాకపోతే మరో పార్టీ వైపు దిక్కులు చూస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో జంపింగ్‌లతో రాజకీయ వేడి హీట్ ఎక్కిస్తున్నది.

- మారుతున్న రాజకీయ సమీకరణాలు
- కండువాలు మార్చుతున్న నేతలు
- జంపింగ్ లతో హీటెక్కిన జిల్లా
- పుంజుకుంటున్న కాంగ్రెస్.. డీలపడుతున్న గులాబి
- అలక బూనిన మాజీ మంత్రి జానారెడ్డి
- రసవత్తరంగా జిల్లా రాజకీయాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన కుంభంఅనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వైఖరిని నిరసిస్తూ ఆ పార్టీని వీడి గత జూలై 24న సీఎం కేసీఆర్ సమక్షంలో గులాబి పార్టీలో చేరారు. భవిష్యత్తులో మంచి పదవులు ఇస్తామని ఆశ చూపి పార్టీలో చేర్చుకున్నాక రెండు నెలలుగా ఆ పార్టీ అధినాయకుడు నుండి ఎలాంటి సమాచారం రాకపోవడం, సీఎం కేసీఆర్ అపాయింట్మెంట్ ఇవ్వకపోవడంతో ఇంటికి పరిమితమయ్యారు. ఆర్థిక అంగ బలం ఉన్న అనిల్ కుమార్ రెడ్డికి సొంతగూటికి రావాలని క్యాడర్ నుండి తీవ్ర ఒత్తిడి వచ్చింది. దీనికి తోడు అనిల్ కుమార్ రెడ్డికి అధిష్టానం వద్ద మంచి పేరు ఉండడంతో సర్వేలన్నీ ఆయనకే అనుకూలంగా ఉండడంతో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకొని తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. అతని చేరికపై రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి విభేదించినట్లు సమాచారం. అనిల్ కుమార్ రెడ్డి పార్టీ మారడంతో బిజెపిలో ఉన్న జిట్ట బాలకృష్ణారెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వెంకట్ రెడ్డి సహకారంతో టికెట్ ఆశిస్తున్న జిట్ట బాలకృష్ణారెడ్డికి అనిల్ కుమార్ రెడ్డి తిరిగి కాంగ్రెస్లో రావడంతో నిరాశ ఎదురైంది. ఇప్పుడు జిట్టా బాలకృష్ణారెడ్డి గులాబీ పార్టీ వైపు చూపులు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అనిల్ కుమార్ రెడ్డి చేరికతో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి డైలమాలో పడ్డారు.

హస్తం వైపు రాజగోపాల్ రెడ్డి చూపు

2018లో మునుగోడులో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. బీజేపీ తరుపున మునుగోడు ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆ పార్టీలో క్రియాశీలకంగా ఉన్నప్పటికీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ పుంజుకుంటుందని మాతృపార్టీలోకి రావాలని క్యాడర్ నుండి తీవ్ర ఒత్తిడి రావడంతో సందిగ్ధంలో పడ్డారు. బీజేపీ అధినాయకులు తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని పార్టీకి అంటీ అంటున్నట్టుగా ఉంటున్నారు. ఆ పార్టీ నిర్వహించే అనేక కార్యక్రమాల్లో దూరంగా ఉంటున్నారు. బీజేపీ అగ్ర నాయకులపై అసమ్మతి నాయకులంతా కలిసి రహస్య సమావేశాలు జరిపినట్లు ప్రచారం జోరు అందుకుంది. బీజేపీ అసమ్మతి నేతలంతా హస్తం గూటికి చేరుతున్నారని ప్రచారం నడుస్తుంది. అందులో భాగంగానే తన అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో తిరిగి హస్తం పార్టీలో చేరేందుకు రాజగోపాల్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు కాంగ్రెస్ అగ్ర నాయకులకు హింట్ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. మునుగోడు టికెట్ ఆశించినట్లు సమాచారం. ఒకవేళ పొత్తులో భాగంగా మునుగోడు వామపక్షాలకు కేటాయిస్తే భువనగిరి ఎంపీ స్థానానికి పోటీ చేయించేందుకు సోదరుడు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రయత్నాలు చేసినట్లు కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.

తనయుల టికెట్ల కోసం జానా అలక

మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి తన ఇద్దరు కుమారులకు నాగార్జునసాగర్, మిర్యాలగూడ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ అగ్రనేతులతో ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం. ఈ మేరకు జానారెడ్డి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యరావు ఠాక్రేను కలిసి చర్చించినట్లు సమాచారం. ఇద్దరు కుమారులకు టికెట్ ఇవ్వాల్సిందేనని అగ్రనేతల ముందు తమ వాదన వినిపించినట్లు తెలిసింది. కాగా ఇద్దరిలో ఒకరికి అవకాశం కల్పిస్తామని, ఇద్దరి విషయం ఆలోచించాలని అధిష్టానం చెప్పడం, ఇద్దరికి టికెట్ ఇచ్చే విషయంపై స్పష్టమైన హామీ రాకపోవడంతో జానారెడ్డి అలక బూనినట్లు ప్రచారం నడుస్తుంది. సమావేశం మధ్యలో నుంచే వెళ్లిపోయినట్లు కార్యకర్తలు చెప్పుకుంటున్నారు.

ఠాక్రేను కలిసిన పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట టికెట్ తనకి ఇవ్వాలని టీపీసీసీ నాయకులు పటేల్ రమేష్ రెడ్డి మంగళవారం తన అనుచరులతో కలిసి రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్యరావు ఠాక్రేను కలిశారు. సూర్యాపేట నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని గత ఎన్నికల్లో పోటీ చేసి అత్యధిక ఓట్లు సాధించానని, రాహుల్ గాంధీ చేపట్టిన జూడయాత్రలో భాగంగా నియోజవర్గ వ్యాప్తంగా యాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు కృషి చేసినట్లు ఠాక్రే కు వివరించారు. ఆ నియోజవర్గం నుండి మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. గతంలో సూర్యాపేట నుండి ప్రాతినిధ్యం వహించగా గత రెండు ఎన్నికల్లో మంత్రి జగదీశ్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఈసారి తనకు టికెట్ ఇవ్వాలని దామోదర్ రెడ్డి గట్టిగా ప్రయత్నిస్తున్నాడంతో అనుచరులతో కలిసి పటేల్ రమేష్ రెడ్డి ఠాక్రేను కలవడం చర్చనీయంగా మారింది. బలం నిరూపించుకునేందుకే అగ్ర నేతలను కలిసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

నేడో రేపో వీరేశం హస్తం గూటికి

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నేడో...రేపో అగ్ర నేతల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని ఉన్నారు. ఇటీవల కాలంలోనే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో పార్టీలో చేరాలనుకున్న వారు అందుబాటులో లేకపోవడంతో చేరిక వాయిదా పడింది. నేడో.. రేపో... వేముల వీరేశం కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. ఆయన ఇప్పటికే నకిరేకల్ కాంగ్రెస్ టికెట్ ను ఆశించగా అధిష్టానం కూడా సుముఖత చూపించినట్లు సమాచారం. కాగా ఆ నియోజకవర్గంలో దైద రవీందర్ తో పాటు మరి కొంత మంది టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నకిరేకల్ టికెట్ తాను సూచించిన వారికే ఇస్తారని గతంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. ఈ నేపథ్యంలో వేముల వీరేశం రాకను కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యతిరేకించినట్లు సమాచారం. దీంతో వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరితే టికెట్ ఎవరికి వస్తుందని చర్చ జరుగుతోంది.

ఎమ్మెల్సీల విషయంలో ...

గవర్నర్ తప్పుడు నిర్ణయం తీసుకొని సెల్ఫ్‌గోల్ చేసుకుంది

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ఎమ్మెల్సీల విషయంలో గవర్నర్ తప్పుడు నిర్ణయం తీసుకుని సెల్ఫ్ గోల్ చేసుకుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎమ్మెల్సీల తిరస్కరణపై గవర్నర్ తమిళిసై చెబుతున్న సాకులు గురువింద సామెతను గుర్తుకు తెస్తున్నాయని తెలిపారు.గవర్నర్ అయ్యే సమయానికి ఆమె బీజేపీకి అధ్యకురాలుగా ఉన్నారన్నారు.పదవి ప్రకటన తర్వాత పదవికి రాజీనామా చేసి గవర్నర్ అయిన తమిల్‌సై నిష్పక్షపాతంగా నిర్ణయాలు తీసుకుంటాననడం అర్థరహితమన్నారు.బీజేపీ నుండి గవర్నర్‌గా వచ్చి ఎదుటి వారిని పార్టీ పేరుతో తిరస్కరించడం సమంజసం కాదన్నారు.గవర్నర్ చెప్పే లెక్క ఆమెకూ వర్తిస్తుందని ఎద్దేవా చేశారు. తిరస్కరణనీతితో ఆమె గవర్నర్ పదవికి అర్హురాలు కాకుండా పోతుందన్నారు.నీతులు చెప్పే గవర్నర్ నైతికవిలువలు పాటిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.



విధుల నిర్వహణలో అలసత్వం వద్దు

- డీసీహెచ్ఎస్ డా. చిన్నానాయక్

నవతెలంగాణ -రామన్నపేట

దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లో విధుల నిర్వహణలో అలసత్వం ఉండరాదని డీసీహెచ్ఎస్ చిన్నానాయక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, వార్డులలో పారిశుధ్యంను మెరుగు పరచాలని, శానిటీజర్ సూపర్ వైజర్‌ను ఆయన ఆదేశించారు. వార్డులలో తిరిగి రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెల్సుకున్నారు. వైద్యులకు, నర్సులకు తగుసూచనలు చేశారు. ఈనెల 29న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయను నందన ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు చేశారు. ఆయన వెంట డాక్టర్ పురుషోత్తం, హెడ్ నర్సులు రాణి, సువర్ణ, స్వప్న ఉన్నారు



29న మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి రాక

- ఏర్పాట్లను పరిశీలించిన మ్మెల్యేగాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 29వ మండలంలోని శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మంత్రులు తన్నీరు హరీష్‌రావు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆలయానికి వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సందర్శించారు. ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు.జాజిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ సాగునీటిరంగ నిపుణులు ఆర్.విద్యాసాగర్‌రావు విగ్రహావిష్కరణ కార్యక్రమం, శ్రీ రామరాజు లక్ష్మీ రాఘవరావు కల్యాణ మండపం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు ఆయన వెంట జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్‌నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఉన్నారు.

జై సైదన్న నినాదాలతో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

బీఆర్ఎస్ నేరేడుచర్ల యూత్ అధ్యక్షులు పోకబత్తిని రాజేష్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇస్తియాకు ఆధ్వర్యంలో సైదన్న భారీ మెజార్టీతో గెలుపే ధ్యేయంగా మంగళవారం నేరేడుచర్ల ప్రధాన వీధులలో సుమారు 250 బైకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణ కార్యాలయంలో సమావేశం నిర్వహించి సైదన్న గెలిపే ధ్యేయంగా భారీ మెజార్టీ దిశగా ప్రతి ఒక్క యూత్ నాయకులు కష్టపడాలని, హుజూర్‌నగర్ అభివృద్ధి కోసం సైదన్న చేసిన కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాన్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎలక్షన్ ఇన్‌చార్జి కొణతం సత్యనారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగెండ్ల శ్రీధర్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మెన్ యామిని వీరయ్య, కౌన్సిలర్లు అలక సరిత సైదిరెడ్డి, అమరారపు లలిత భరతకుమార్, వేమూరి నాగవేణి నారాయణచౌదరి, ఎస్కె.భాష ,ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, వల్లంశెట్ల రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు గడ్డ కేసీఆర్‌కు అడ్డా

- ఎమ్మెల్యే గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- యాదగిరిగుట్ట



ఆలేరు గడ్డ కేసీఆర్‌కు ఎన్నటికైనా అడ్డగా ఉంటుందని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గుండాల మండలం పెద్ద పాడిశాల గ్రామం నుండి ఎంఎస్ఎఫ్ గుండాల మండల అధ్యక్షుడు కందుకూరి చందు నాయకత్వంలో 200 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సమాజం మొత్తం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్‌ను బలపరచాలన్నారు.గత తొమ్మిదేండ్ల నుండి రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. వీరితోపాటు తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన సుమారు 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. గుండాల మండలం, వంగాల గ్రామం నుండి కూడా వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గుండాల మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ ,తుర్కపల్లి మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి ,ఎంపీపీ సుశీల రవీందర్ నాయక్ ,మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ రామకృష్ణారెడ్డి ,సంఘీ వేణుగోపాల్ ,శ్రీనివాస్ రెడ్డి ,గట్టు తేజస్వి గడ్డమీద పండరి సర్పంచ్ పాండు యాదవ్ నాయకులు శ్రీధర్ గౌడ్ నాగరాజు ,గూడ మధు గౌడ్ పాల్గొన్నారు . పార్టీ లో చేరిన వారిలో ఎండి అష్రాఫ్ ,ఎండి గౌస్ ,రావుల లింగమల్లు ,కాసరబోయిన బాల నర్సయ్య ,ఆవుల మల్లేష్ ,చిప్పలపల్లి సోమనర్సయ్య ,భిక్షం ,వేముల పెద్ద మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశమివ్వండి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



నాలుగేండ్లలో మునుగోడు నియోజకవర్గంలో ఆగిపోయిన అభివృద్ధిని ఆరు నెలల్లోనే వేల కోట నిధులతో చేసేందుకు ఆశీర్వదిస్తే సీఎం కేసీఆర్ , జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వాడ వాడన సిసి రోడ్లు , బీటీ రోడ్లు నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేసిన నాకు మరోసారి అవకాశం ఇస్తే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు . మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద మండల కేంద్రంలోని బీజేపీ, కాంగ్రెస్ వార్డు సభ్యులు , నాయకులు , కార్యకర్తలు వందమంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ నాయకుల మాటలను నమ్మే రోజులు పోయాయన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరేందుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్ కూడా రావడం కష్టమేనన్నారు . రాష్ట్రంలోని ప్రజలందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో ప్రజలకు అవసరాలు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాల రూపకల్పన చేయడం తో దేశానికే తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా నిలిచిందన్నారు . బీఆర్ఎస్‌లో చేరిన వారు మునుగోడు ఉపసర్పంచ్ పందుల పవిత్ర శ్రీను,ఈద రాములు,పోలే రాజు, దుబ్బ రాజశేఖర్,పందుల సైదులు,పందుల రాజు,పందుల మల్లేష్,తోలకొప్పుల వెంకులు,ఏర్పుల రేణుక , పాలకూరి ప్రమీల, ఎర్పుల గిరి,కురుమర్తి దిలీప్ ,పోలే సాయి, కురుమర్తి దిలీప్ , కురుమర్తి చిన్న, చిలుముల వెంకట్ , బీసం సైదులు , మునుగోటి వంశీ , కుర్రి అఖిల్ , పందుల నవీన్ ప్రసాద్ , పోలె సాయి , పోలె బన్నీ తోపాటు మరికొంతమంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి , ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , సీనియర్ నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి , ఎంపీటీసీ ఈద నిర్మల శరత్ బాబు , పట్టణ అధ్యక్షులు రావిరాల కుమారస్వామి , వార్డు నెంబర్ మిర్యాల మధుకర్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గులాబీ జెండాతోనే ప్రజల జీవితాల్లో వెలుగులు

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ -చింతపల్లి



గులాబీ జెండానే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు..మంగళవారం చింతపల్లి మండలం మాల్ లో విరముష్టి (విరబద్రియా)సంఘం నుంచి 200కుటుంబాలు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కారు గుర్తుకు ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికీ గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయన్నారు. పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయన్నారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అధికమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, బాదేపల్లి పులిరాజ్,నర్సింహా,కుంభం శ్రీశేలం గౌడ్,దండేటికార్ ప్రసాద్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలను పట్టించుకోకుంటే పతనం తప్పదు'

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రజా సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుంటే, పతనం తప్పదనిసీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హెచ్చరించారు. ఆలేరు పట్టణంలో మంగళవారం టిఎన్జీవో భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యురాలు, మాటూరు. జానమ్మ అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో ఆలేర్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ , సీనియర్ నాయకుడు ఆయిల్ సత్తయ్య, మండల పార్టీ కార్యదర్శి చౌడబోయిన. కనకయ్య ,రవి, పోతు.ప్రవీణ్ , పల్లె. శీను ,తెడ్డు.ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకేనా?'

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీబంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మీ డబుల్ బెడ్ రూమ్ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకేనా అని, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలోని ఇండ్లు లేని నిరుపేద ప్రజలు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ సర్పంచులు ఎవరికి తెలియకుండా వారికి ఇష్టం వచ్చినట్టుగా, ఇండ్లు ఉన్న వారికే గృహలక్ష్మీ ఇళ్లు మంజూరు చేశారన్నారు.నిరుపేదలైన తమకు ఇళ్లు ఇవ్వలేదని పేదప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో జాతీయ రహదారిని దిగ్బంధం చేసి నిరసన వ్యక్తం చేశారు.వారికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామసభల తీర్మానం లేకుండా, ఇష్టారాజ్యంగా ఇండ్లు లేని వారికి కాకుండా, ఇండ్లు ఉన్న వారికే గృహలక్ష్మీ మంజూరు చేసి పేద ప్రజలకు అన్యాయం చేశారని మండిపడ్డారు.గుడిసెలు, పెంకుటిల్లు, రేకులు ఉన్న పేదవాళ్లను పక్కన పెట్టి ప్రభుత్వ ఉద్యోగస్తులకు,పక్క భవనాలు ఉన్నవారికే గృహలక్ష్మీ పథకం వర్తింపజేశారని ఆరోపించారు. తాము నివాసం ఉంటున్న గృహాలను పరిశీలించి తమకు గృహలక్ష్మీ పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

1986 ,87 ఏడవ,తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులు పట్నం. శ్రీధర్, బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మల్లారెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్. ఖాదీర్, రమేష్, అంజిరెడ్డి, నగేష్ ,రమణారెడ్డి, శారద, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని దేవానాయక్‌తండాలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ ప్రేమ్‌ప్రసాద్, సర్పంచ్ రామోజీ,బీఆర్ఎస్ నాయకులు బొడ్డు సైదులు, ఇస్లావత్ సురేందర్, దేవానాయక్, సూర్యనాయక్, సందీప్, సంతోష్, కాంగ్రెస్ మామిడాల అధ్యక్షుడు బంగారు లింగయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: మండలంలోని జాన్‌పహాడ్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు క్రిష్టిపాటి అంజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ సైదా, షేక్ సైదులు, గజ్జి సైదులు, పిడమర్తి ప్రేమ్‌కుమార్, రూపావత్‌రమేష్, షేక్ షరీఫ్, షేక్‌నబి, లకావత్ నర్సింహ, నాయిని మధు, షేక్ సైదావలి,యాకుబ్, నాగుల్‌మీరా, బాణావత్ బాలసైదా, రాజు, షేక్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

గణపతి పూజల్లో పలువురు నేతలు

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలో నెలకొల్పిన వినాయకుడి పూజ కార్యక్రమాలకు పలువురు నేతలు బారులు తీరారు. మండలం లోని యాగ్రబెల్లి పంచాయితీ పరిధిలో నెలకొల్పిన వినాయక విగ్రహాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ దర్శించుకొని నిర్వాహకులకు సుమారు రూ.24 వేల రూపాయలను అందించారు. ఉట్కూరు నారమ్మ గూడెం గ్రామాల్లో కేసిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్ రెడ్డీ, వలబాపురం వెనిగండ్ల వడ్డెరి గూడెం గ్రామాలలో నెలకొల్పిన వినాయక విగ్రహాలను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బసిరెడ్డి పాండు రంగారెడ్డి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాములురి నర్సింహ చారీ జంగిలి రాములు యగ్రబెల్లి సర్పంచ్ సలహదారు కోటిరెడ్డి తదితులున్నారు.

రెవెన్యూ డివిజన్ కోసం కొనసాగిన దీక్ష

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేయాలని నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాలు, అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారం 13వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు, అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పాత తాలూకా కేంద్రమైన నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేసేంతవరకు ఉద్యమ ఆపేది లేదని, నాంపల్లి మండలాన్ని చండూరు రెవిన్యూ డివిజన్లో కలపద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య, దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదెపాక వేలాద్రి,యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, శైలం, నరేష్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలంటూ తీర్థయాత్ర

నవతెలంగాణ-చిట్యాలటౌన్

వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సారథ్యంలో మూడో సారి ప్రభుత్వం రావాలని తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ చేపట్టిన మూడు రోజుల "తీర్థయాత్రలు" కార్యక్రమం ఈ నెల 24వ తేది ఆదివారం మొదలై నేటి తో ముగిసింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుండి ఈ యాత్ర ప్రారంభమైంది. ఎన్నికల తర్వాత మళ్లీ మూడో సారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మరొకసారి యాత్ర చేపట్టి మొక్కిన మొక్కులను తీర్చడం జరుగుతుందని తెలిపారు.

బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని తోపుచర్ల గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, ఐసీడీసీ సూపర్వైజర్ రజిని ఆధ్వర్యంలో మంగళవారం భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను తెలియజేసి దానికి గల శిక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ యాదయ్య, ఐసీడిసి సూపర్ వైజర్‌లు రజిని, నాగమణి, ఉపాధ్యాయులు ఎండి జాఫర్, రాంబాబు, రామకృష్ణ, వెంకన్న, ఇ.వెంకన్న, గౌస్ బేఘ్, అంగన్ వాడి టీచర్లు లలిత,గీత విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ చేసిన కౌన్సిలర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న కారణంగా గర్భిణీ మహిళలకు, బాలింతలకు మరియు చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందడం లేదనే విషయం తెలుసుకొని మూడవ వార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ స్పందించి అంగన్వాడీ సూపర్వైజర్ సైదాబీ మరియు ఆర్పి నాగమణి చొరవతో మంగళవారం గర్భిణీలకు, బాలింతలకు మరియు చిన్నపిల్లలకు పాలు, గుడ్లు మరియు తదితర పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నిరంజన్, బాలింతలు, గర్భిణీలు మరియు చిన్న పిల్లలు, వార్డు సభ్యులున్నారు.

సూర్యాపేట జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సూర్యాపేట జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.స్థానిక ఎంపీపీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యున్నతి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె పాత్ర కీలకమైందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రజకులకు ఐదు అసెంబ్లీ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామల శివారెడ్డి ,రజక సంఘం నాయకులు నారాయణ, భవాని, శంకర్, సైదులు, శ్రీనివాసులు, గూడెపు దీప తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో..

తుంగతుర్తి : తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పాయని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మండలకేంద్రంలోని గ్రంథాలయం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాములు గౌడ్, గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ చెరుకు పరమేష్ ,ఎల్లబోయిన బిక్షం, శ్రీనివాస్, కటకం సూరయ్య, వెంకన్న ,రవికుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మండలంలోని పెదవీడుగ్రామపంచాయతీ కార్యాలయంలో వీరనారి ఐలమ్మ జయంతి నిర్వహించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ సయ్యద్ బీబీకుతుబ్, ఎంపీటీసీ కుందూరు వెంకట్‌రెడ్డి, దుగ్గి సైదులు,లక్ష్మయ్య, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి అన్నారు.మున్సిపల్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ దండు శ్రీనివాస్, కౌన్సిలర్లు పత్తెపురం సరిత, డాక్టర్ మల్లెల వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్ పాల్గొన్నారు.

కోదాడరూరల్: మండలపరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక భాషా నిలయం గ్రంథాలయం ఆవరణలో చాకలి ఐలమ్మ 128వ జయంతిని గ్రంథాలయ చైర్మెన్ వట్టికూటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పాపిశెట్టిసత్యం, రేపాకుల రామకృష్ణయ్య, ఈర్ల సీతారాంరెడ్డి, జాబిశెట్టి శ్రీనివాసరావు, ఇర్ల నారపరెడ్డి, బండి చిన్న కోటయ్య, ఆతుకూరి నాగేశ్వరరావు, జాబిశెట్టి నాగప్రసాద్, సంపటం శ్రీనివాసరావు, కాసాని సత్యం, గూడెపు వెంకటేశ్వర్లు, ఖదీర్, కుక్కడకు గోపయ్య, కొలిశెట్టి వెంకన్న, ఎస్‌డి మౌలానా, కుర్రి పూర్ణయ్య,పీడమర్తి ప్రసాద్, ఆత్కూరి రమేశ్, ఆత్కూరి రామకోటి పాల్గొన్నారు.

నేరేడుచర్ల :తెలంగాణ సాయుధరైతంగా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతిని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని సెంటర్ వద్ద ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్‌బాబు, కొనతం సత్యనారాయణరెడ్డి, వల్లంశెట్ల రమేశ్‌బాబు, గుర్రం మార్కండేయ, యామిని వీరయ్య,చిత్తలూరి సైదులు, ఇంజమూరి రాములు, ఆకారపు వెంకటేశ్వర్లు, పోకబత్తిని రాజేష్, ఇస్తియాక్, చంద్రయ్యగౌడ్ దితరులు పాల్గొన్నారు.


నేరేడుచర్లలో..

బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోండి

నవతెలంగాణ-మునుగోడు

మండల కేంద్రంలో మునుగోడు నుండి నల్లగొండ వెళ్లే ప్రధాన రహదారి వెంట అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేస్తే బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఎస్పీ మండల నాయకులు పందుల సురేష్ మంగళవారం మునుగోడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సాగు కోసం ఉపయోగపడాల్సిన భూములలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు నిమ్మకు నీరు ఎత్తిన విధంగా వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు.

విఘ్నేశ్వరుని అనుగ్రహం అందరిపై ఉండాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుని అనుగ్రహం మన అందరిపై ఉండాలని బూసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ కొత్తబ్రిడ్జి వద్ద కొత్త బ్రిడ్జి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడిని బూసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసిరెడ్డి పాండురంగారెడ్డి మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాతారావు, పుల్య నాయక్, వల్యా నాయక్, హరికృష్ణ, శ్రీను, శంకరయ్య అరుణ్ కుమార్, వినోద్, ధనలక్ష్మి, రాజేశ్వరి, మాధవి, జీజా, కిరి, బుజ్జి, రామలక్ష్మి, సరిత ఉన్నారు.





యువసిరీస్ ట్రోఫికి ఎంపికైన సాయికిరణ్, కోటేష్

నవతెలంగాణ-పెద్దవూర

తమిళనాడులోని మదురైలో జరుగనున్న యువ సిరీస్ ట్రోఫీకీ మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన దుగ్యాల సాయికిరణ్, కుంటి గొర్ల కోటేష్ ఎంపికకావడంతో గ్రాస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా మంగళవారం కబడ్డీ కోచ్ పల్లెబోయిన సత్యనారాయణ యాదవ్ మంగళవారం తుంగతూర్తిలో మాట్లాడుతూ తమిళనాడు మధురైలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 27 వరకు జరుగుతున్న కబడ్డీ యువ సిరీస్ కి తుంగతూర్తి గ్రామ క్రీడాకారులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా కబడ్డీ క్రీడల్లో సహకరించిన నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.భూలోకరావు, ప్రధాన కార్యదర్శి గొట్టిపాటి కర్తయ్య, చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ నల్గొండ బొమ్మ పాల గిరిబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అడుగడుగునా ఎమ్మెల్యే అడ్డుపడుతుండు

- అదనపు ఎస్పీకి కౌన్సిలర్ పిల్లి రామరాజు వినతి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గ వ్యాప్తంగా తన కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అడుగడుగునా అడ్డుపడుతున్నాడంటూ ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్, ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ఆరోపించారు. తనను ఇబ్బందులకు గురి చేస్తున్న ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం తన అనుచరులతో రామాలయం నుండి ఎస్పీ ఆఫీస్ వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి జిల్లా అదనపు ఎస్పీ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశాసి మాట్లాడారు. తాను వినాయకుని మండపాల వద్దకు పూజా కార్యక్రమాలలో పాల్గొనమని పిలిచినప్పుడు తన కార్యకర్తలతో కలిసి పాల్గొంటూ ఉండగా ఎమ్మెల్యే డైరెక్షన్ లో పోలీసు లు అనేక అంతరాలు కలిగిస్తు వినాయక చవితి ప్రారంభమైన నాటి నుండి స్థానిక ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, పోలీసు వారు నన్నే టార్గెట్ గా చేసుకొని అడుగడుగునా అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రికి రాత్రే భూపాల్ రెడ్డి అనుచరులు తన ఫ్లెక్సీలను వరుసబెట్టి అన్నింటిని చించి వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అరాచకాలన్నింటికీ భూపాల్ రెడ్డి మాత్రమే కారణం. నేను ఒక బహుజన, బి.పి నాయకుడిగా ఎదుగుతున్న క్రమంలో, ప్రజలలో ఆదరణ పెరుగుతున్న క్రమంలో ఇదంతా స్థానిక ఎమ్మెల్యే ప్రోద్భలంతోనే నాకు, నా కార్యకర్తలకు పోలీసులు కావాలని ఆటంకాలు కల్పిస్తున్నారని తెలిపారు. సామాన్యుడైనా ప్రజా ప్రతినిధి ఐనా చట్టాన్ని అందరికి సమానంగా ఉపయోగించాల్సిన పోలీసు వారు వివక్షతను చూపిస్తున్నారని అన్నారు. కావునా నా ఫ్లెక్సీ లను చించి వేసిన స్థానిక ఎమ్మెల్యే కందర్ల భూపాల్ రెడ్డి పై, వారి అనుచరులపై వారికి సహకరిస్తున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, తనకు, తన కార్యకర్తలకు రక్షణ కల్పించాలని కోరారు.



ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-చింతపల్లి

శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించనున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలలో విజయవంతం చేయాలని స్థానిక షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ మంగళవారం తెలిపారు. సమస్త రాహు కేతు కుజ, దోష నివృత్తి కోసం 516 జంటలతో నిర్వహించనున్న మహా ధార్మిక కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కొంగరకలాన్ లోని శ్లోక కన్వెన్షన్ హాల్లో ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సర్వ శాంతి కోసం జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు .పీఠం నిర్వాహకులు వేళ్ళూరి నవీన్ శర్మ ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.

నకిరేకల్‌లో స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమం

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 15 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛభారత్ దివస్, స్వచ్ఛత హై సేవ 2023 పురస్కరించుకొని ఇండియన్ స్వచ్ఛత లీగ్, సపాయి మిత్ర సురక్ష సివిర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నారాయణ పాఠశాలలో స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ నల్ల బాలాజీ, కౌన్సిలర్ గడ్డం లక్ష్మీనరసింహస్వామి, మున్సిపాలిటీ పర్యావరణ ఇంజనీరు నాగరాజు, పట్టణ స్వచ్ఛ బ్రాండ్ అంబాసిడర్ కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణకేంద్రంలో ఆశావర్కర్లు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనమివ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత, మండల అధ్యక్షురాలు జ్యోతి పాల్గొన్నారు.

రోడ్లకు నిధులు మంజూరు చేయడం హర్షణీయం

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని పలు గ్రామాలను కలిపే పలు రోడ్ల ప్యాచ్ వర్క్ లకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిధులు మంజూరు చేయించడం హర్షణీయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఇస్కిల్లా గ్రామం నుండి ఉత్తటూరు గ్రామం వరకు, ఇంద్రపాలనగరం నుండి వెలిమినేడు వరకు, బోగారం వయా నిదాన్ పల్లి నుండి లక్ష్మాపురం వరకు పిడబ్ల్యూ రోడ్లకు వరకు ప్యాచ్ వర్క్ నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్, నాయకులు ఎండి అస్లాం బెగ్, ఆవుల నరేందర్, సల్ల సత్య ప్రకాష్, నోముల శంకర్, వర్కల మొగులయ్య, జాల అమరేందర్ రెడ్డి, శివరాత్రి కుమార్, కల్లూరి నరేష్, చిన్నపాక రమేష్, చెరుకు ఉపేందర్, బాలగోని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

దొంగిలించిన ఫోన్‌ను బాధితునికి అప్పగించిన పోలీసులు

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

రామన్నపేట మండలం నిధానపల్లి గ్రామానికి చెందిన జినుకల శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తి తన వివో వై 35 సెల్ ఫోన్ ను భువనగిరి బస్టాండ్‌లో మార్చి 21న గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు.ఈ విషయం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి అట్టి ఫోన్ ను గుర్తించి మంగళవారం అందజేసినట్లు సిఐ సుధీర్ కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్నచో ఆ ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే తిరిగి పొందే అవకాశం ఉందని అన్నారు.ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సోమయ్య, కానిస్టేబుళ్లు కొండా రెడ్డి (క్రైమ్),వరలక్ష్మి పాల్గొన్నారు.

నియోజకవర్గ అధ్యక్షులుగా పడేసాబ్

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపు

ఎఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎస్కే. బడే సాబ్ మంగళవారం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షుడు సంజీవ రెడ్డి,టిసి జాతీయప్రచార కార్యదర్శి ఎర్రగోని నాగన్న,నల్గొండ జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సుడుగు జీవన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి,నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి స్రవంతి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమళ కృష్ణారెడ్డి, పూన్న కైలాస్, లకు కృతజ్ఞతలు తెలిపారు.

పేదల రేషన్ బియ్యం తొలగించేందుకు కుట్ర చేస్తున్న ప్రభుత్వం

నవ తెలంగాణ-మోత్కూర్

రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోగా ఈకేవైసీ పేరుతో ఉన్న రేషన్ కార్డుల్లో పేర్లను తొలగించి రేషన్ బియ్యం దూరం చేసే కుట్ర చేస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మంగళవారం మోత్కూరు లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రభుత్వం కార్డులిచ్చి కొత్తగా పెళ్లి అయినవారి, పిల్లల పేర్లు చేర్చాలని ప్రజలు కోరుతున్నారని, కానీ ప్రభుత్వం ఉన్నకార్డులనే ఈకేవైసీ పేరుతో తొలగించే కుట్ర చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధానాలను మానుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని, పేర్లు చేర్పులు, మార్పులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

నవతెలంగాణ -రాజాపేట

రాజాపేటమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ఎంపీపీ గోపగాని బలమని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. మండలంలోని గాంధీ చౌరస్తా వద్ద అఖిలపక్షం , రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్ , స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు , నమిల మహేందర్ గౌడ్, ఆడెపు శ్రీశైలం, నవీన్ కుమార్, సిద్దులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని వెంకటపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కొడపాక శంకర్ కొడపాక రవి ,వెంకటపురం గ్రామ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి గ్రామ నాయకులు కల్లూరి శ్రీనివాసరెడ్డి కల్లూరి నరసింహారెడ్డి పల్లెపాటి చంద్రవాస్ రజక సంఘం నాయకులు పోతరాజు జహంగీర్ కొడపాక బిక్షపతి కొడపాక వెంకట పాపయ్య, పాముల సత్తయ్య, బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : తెలంగాణ సాయుధ పోరాటం కాలంలో చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి యువతకు ఎంతో స్పూర్తిదాయకమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రం లోని చెరువు కట్ట చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు బొడ్డుపల్లి మైసయ్య, లోడంగి రామకృష్ణ, నిలిగొండ నర్సయ్య, ఎర్రబెల్లి ముత్తయ్య, వడకాల నర్సయ్య, శంకర్, స్వామి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



రజక వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో...

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 128 జయంతిని మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రజక వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు కూసంపెల్లి నర్సయ్య , ఉపాధ్యక్షుడు బొడ్డుపెల్లి మైసయ్య, కార్యదర్శి బొడ్డుపెల్లి లక్ష్మయ్య , బొడ్డుపెల్లి సతీష్ , కూసంపెల్లి సోమనర్సయ్య , కే.యాకయ్య ,బి.చిన్న యాకయ్య, కె. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేర్ పట్టణంలో మంగళవారం చకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని మంగళవారం పట్టణకేంద్రంలోని ఆమె విగ్రహానికి మున్సిపల్ చైర్మెన్ వస్పరి. శంకరయ్య, ఆలేరు బీఆర్ఎస్పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బేతి . రాములు, రాయపురం. నరసింహులు,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడేపు. బాలస్వామి, జిల్లా ఆర్టిఏ డైరెక్టర్ పంతం. కృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పత్తి.వెంకటేష్,కుండే . సంపత్ మాజీ సర్పంచ్ దాసి.తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ 128 వ జయంతిని మండలంలోని కొలనుపాక గ్రామంలో, బాపూజీ రజక సంఘం ఆధ్వర్యంలో, చాకలి .ఐలమ్మ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చాకలి ఐలమ్మ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పోలీస్ కిష్టయ్య, తెలంగాణ తల్లి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంపీపీ, గందమళ్ళ .అశోక్, రాజయ్య,నర్సింహులు, అంజయ్య, బాస్కర్, అశోక్ ,బాలమల్లేశం, మల్లారెడ్డి, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతిని మంగళవారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో మండలం రజక సంఘం అధ్యక్షులు కొండూరు శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రామన్నపేట పట్టణంలోని రజక సంఘం మండల సంఘం ఉపాధ్యక్షులు మాంద్ర నరేష్, పట్టణ మాజి అధ్యక్షులుమాంద్ర పెద్ద నరేష్, నాయకులు నడిగోటి రమేష్, అక్కినేపల్లి లింగయ్య, దామెర నరసింహ, మాన్ రాజశేఖర్, బాసాని రాజు, మల్లేశం, రాములు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించాలి

- అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు సిలబస్ లోని అంశాలతో పాటు కాంపిటీటివ్ పరీక్షలు సమర్ధంగా ఎదుర్కొనేలా వారిలో పోటీతత్వాన్ని పెంపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి కోరారు. మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్), పల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందచేయడం కొరకు జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ జి వీరారెడ్డి మరియు జిల్లా విద్యాధికారి కె నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టిపియుయస్ ఉపాధ్యాయుల హక్కుల కోసమే కాకుండా విద్యార్థుల సంక్షేమం, అభ్యున్నతికి పాటుపడడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిపియుయస్ జిల్లా అధ్యక్షులు రేపాక ఉమ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సివి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు జైనీ వేంకటేశ్వర్, గౌరీశంకర్, కందుల ఉపేందర్, వలిగొండ మండల అధ్యక్షులు మన్నెం నరేందర్ రెడ్డి, పల్రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్ రెడ్డి రాంరెడ్డి, డైరెక్టర్ పల్ రెడ్డి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కులాంతర వివాహం

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



సామాజిక కార్యకర్త సమక్షంలో సోమవారం రాత్రి భువనగిరి పట్టణ శివారులోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో కులాంతర ప్రేమ వివాహం జరిగింది. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం మన్నేవారిపంపు గ్రామానికి చెందిన బోయిని ఉప్పలయ్య పెద్ద కుమారుడు బోయిని జంఫేష్(26), చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ కు చెందిన గుణమేని జంగయ్య చిన్న కుమార్తె తేజశ్రీ (23) ని వివాహం చేసుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న కులరహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో వివాహం చేసుకున్న నూతన వధూవరులను, దేవాలయ పూజారి, వరుని స్నేహితులు అభినందనలు తెలిపి, శుభాశీస్సులు అందజేశారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అనిల్ అరెస్ట్‌ను ఖండించండి

నవతెలంగాణ - భువనగిరి

అక్రమంగా అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ అరెస్టును ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. అడ్డ గూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామంలో ఈనెల 20న డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సు బోల్తా పడి కొంతమంది మరణించడం జరిగిందని,. మరణించిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని రోడ్డుపై ధర్నా నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ ను అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ చేసి జైలుకు పంపించారని తెలిపారు.. ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు చేసే ఉద్యమకారులని ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దాహంతో ప్రశ్నించే గొంతుకులను నొక్కుతున్నాయని పేర్కొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

దండు మల్కాపురం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంగళవారం రోజు స్థానిక ఇన్స్పెక్టర్ దేవేందర్ తో కలిసి చౌటుప్పల్ ఏసిపి మొగిలయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ఎసిపి మొగిలయ్య మాట్లాడుతూ రేపు ప్రారంభమవుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ముందస్తుగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో చెరువులు నింపాలి

నవతెలంగాణ- బీబీనగర్

జిల్లాలోని మూసీ పరివాహక ప్రాంతలలో చెరువులను గోదావరి జిల్లాలతో నింపాలని గోదావరి జలాల సాధన సమితి కన్వీనర్ పిట్టల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు హైదరాబాదులోని నీటిపారుదల శాఖ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఈ విషయంపై తగు విచారణ చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువులలో గోదావరి జలాలతో నింపడానికి ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఆయన వెంట బొమ్మగాని విశ్వం గౌడ్, రామచందర్ ,తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ- రాజాపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం 413 వ రోజుకు చేరింది. ఈ దీక్షకి గుర్రం సిద్ధిరాములు ,చల్లూరి చిన్నపోశయ్య , కలకుంట్ల కొమురయ్య, మారబోయిన సోమయ్య కటకం నాగేష్, పీర్లపల్లిస్వామి ఎలగందులశ్రీనివస్, లెల్లెపటి పాపిరెడ్డి, పాము సతయ్య, మద్దతు తెలిపారు..